

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 29 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 04 - అక్టోబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల

# పథకానికి కేబినెట్ ఆమోదం

- ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం
- అమరావతి అభివృద్ధి పనుల వేగవంతానికి ఎస్‌పీవీ ఏర్పాటు
- రాజధానిలో మిగిలిన భూముల సేకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- టెక్ హబ్‌ల ఏర్పాటుకు 'లిఫ్ట్' పాలసీకి అనుబంధ ప్రతిపాదనల ఆమోదం
- ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో కారవాన్ టూరిజం పథకానికి మంత్రివర్గం ఆమోదం
- "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు
- జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశాలపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ**

రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2 లో

## ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

- వారికి రూ.4 లక్షల పరిహారం
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్
- ప్రస్తుతం జిల్లాల్లో పరిస్థితులపై ఆరా



ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. - మిగతా 2 లో

# తిరుపతిలో హై అలర్ట్




- రైల్వే స్టేషన్, బస్టాండులో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- తిరుపతి నగరానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఈమెయిల్ ద్వారా నగరంలో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక
- వెంటనే అప్రమత్తమైన జిల్లా పోలీసు యంత్రాంగం
- తిరుమల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- ప్రజలు భయపడొద్దని, వదంతులు నమ్మొద్దని ఎస్పీ భరోసా
- ఈమెయిల్ బెదిరింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు

## యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి

- ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్
- పాకిస్థానే కాల్పుల విరమణ కోరింది.. ట్రంప్ గొప్పలు చెప్పొద్దు
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ యుద్ధ విమానాలు కూల్చివేశామన్న ఏపీ సింగ్
- కాల్పుల విరమణ కోసం పాకిస్థానే తమను అభ్యర్థించిందని స్పష్టీకరణ
- డొనాల్డ్ ట్రంప్ వాదనలను తోసిపుచ్చిన ఎయిర్ చీఫ్
- పీఓకేలో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని వెల్లడి
- భారత్ విమానాలు కూలాయన్నది పాక్ ఆర్మీ దుష్ప్రచారమన్న ఏపీ సింగ్




ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ కోసం పాకిస్థానే భారత్‌ను అభ్యర్థించిందని, ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం ఏమాత్రం లేదని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన అమెరికా తయారీ - మిగతా 2 లో

## కరూర్ తొక్కిసలాట ఘటన
## సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

- కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది
- రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది



కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ తొక్కిసలాట ఘటనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరును ఎందుకు చేర్చలేదంటూ దాఖలైన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తొక్కిసలాట జరిగిన తర్వాత టీవీకే నేతలందరూ ఘటనా స్థలం దగ్గర నుంచి వెళ్లిపోవడాన్ని - మిగతా 2 లో

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

**దత్తాత్రేయ అంటే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తిగా తెలుసన్న కవిత**

**20 ఏళ్లుగా కుల, మతాలకు అతీతంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారన్న కవిత**

**దత్తన్న వద్దకు ఏదైనా పని కోసం వెళితే కచ్చితంగా పరిష్కారమయ్యేదని వ్యాఖ్య**




## రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

- రక్షణ శాఖ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మెమోరాండం
- తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్న పొన్నం
- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి




ప్రజా ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని కొన్ని రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అభ్యర్థించింది. ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అంశాలపై ఆయన ఒక మెమోరాండం సమర్పించారు.జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన - మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు




**దసరా ముందు ఎంత పెరిగిందంటే**

**సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు**

**దసరాకు ముందు పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు**

**గత ఏడాదితో పోలిస్తే 3 రోజుల్లోనే 80 శాతం విక్రయాలు పెరుగుదల**

# సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

- సందేశం పంపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం
- పాల్గొన్న ప్రముఖులు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, నాగార్జున వంటి ప్రముఖుల హాజరు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం
- సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ సందడిగా సాగింది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దసరా మరుసటి రోజు నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.

**సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం**
**పాల్గొన్న పలువురు ప్రముఖులు**

ఈ వేడుకలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీపీఐ నేత నారాయణసినీనటులు నాగార్జున, బ్రహ్మానందం పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం సాగింది. ఈ - మిగతా 2 లో

# ఇప్పటికీ వీడని సందేహాలు




బిహార్‌లో వివాదరహితంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొంది ంచాలన్న సదుద్దేశం ఎన్నికల సంఘానికి (ఈసీ)కి ఉందా? మంగళవారం విడుదల చేసిన బిహార్ ఓటర్ల తుది జాబితా గమనిస్తే ఈ విషయంలో ఎవరికైనా సంశయం కలుగుతుంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లని ఆ జాబితా ప్రకటిస్తోంది. వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట జూన్ 24న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించే నాటికి బిహార్ ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు.అంతకు ఆర్నెల్ల ముందు ప్రకటించిన ఆ జాబితాను కాదని మళ్లీ ఆదరా బాదరాగా ఈ సవరణ దేనికని విపక్షాలు ప్రశ్నించాయి. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, అటుపై జాబితాలోకి ఎక్కిన వారిని సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ రకాల పత్రాలు కోరటం కొత్తగా అమల్లోకి తెచ్చిన ప్రక్రియ సారాంశం. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకు ముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం... లేదా రెండూ సమర్పించాలి.జూలై 1, 1987 – డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు ఈ పత్రాలతో పాటు తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించిన వారు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లితండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. లేనట్టయితే జాబితాలో చోటుండబోదని ఈసీ ప్రకటించింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరకు ఆధార్‌ను చేర్చారు.ఆగస్టు 1న ప్రకటించిన తొలి ముసాయిదా జాబితా ఓటర్ల సంఖ్యను 7.24 కోట్లుగా ప్రకటించినప్పుడు విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఆధార్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న ధర్మాసనం సూచన అమలు చేసి తాజాగా ప్రకటించిన ముసాయిదాలో కూడా సంశయాలు తప్పలేదు. 2020 జూలైలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ – జనాభా జాతీయ కమిషన్ సంయుక్తంగా విడుదల చేసిన జనాభా అంచనా నివేదిక ప్రకారం బిహార్‌లో 18 ఏళ్లు, అంతకుపైబడి వయసున్న జనాభా 8.18 కోట్లు. తాజా ఓటర్ల జాబితా గమనిస్తే ఇందులో 76 లక్షలమంది ఓటర్లుగా నమోదు చేసుకోలేదనుకోవాలి. అయిదేళ్లనాటి కేంద్ర నివేదిక కేవలం అంచనాయే అనుకున్నా తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలోని సంఖ్య దానికి దరిదాపు ల్లోనైనా ఉండొద్దా? ఈసీ తీరుపై సంశయాలు వ్యక్తం కావటానికి మరో కారణముంది. సెప్టెంబర్ 1న గడువు ముగిసే సమయానికి ఓటర్ల జాబితాలో చేర్చమంటూ తమకు 16.93 లక్షల దరఖాస్తులు అందాయని సంస్థ స్వయంగా ప్రకటించింది. ఇకపై దరఖాస్తులు స్వీకరించేది లేదని కూడా చెప్పింది. మరి 21.53 లక్షలమంది కొత్త ఓటర్లు చేరారని ఇప్పుడెలా ప్రకటించారు? సెప్టెంబర్ 1 తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారనుకోవాలా? రెండింటి మధ్యా వ్యత్యాసం ఏకంగా 4.60 లక్షలుంది. మరి సంశయాలు రావా? దీనిపై వివరణనివ్వొద్దా? ఆ సంగతలా ఉంచి తొలగించిన 47 లక్షలమందిలో ఏయే కారణాలతో ఎంతమందిని తొలగించారన్న డేటా లేదు. ఈసీ అనుమానించినట్టు వాస్తవంగా 'విదేశీయులు'గా ముద్రపడిన వారెందరు? 'అనర్హులైన ఓటర్లు'గా పరిగణించి 3.66 లక్షలమందిని తొలగించామన్నారు. వీరంతా 'విదేశీయులు' అనుకోవాలా? ఏ పత్రమూ దాఖలు చేయలేని వారి మాటేమిటి? ఇక మృతులు, శాశ్వతంగా వలసపోయినవారు,రెండుచోట్ల నమోదైనవారు ఎందరన్న వర్గీకరణ కూడా లేదు. జిల్లాలవారీ డేటా సైతం ఇవ్వలేదు. పట్నా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1.63 లక్షలు పెరిగిందని అక్కడి జిల్లా పాలనాయంత్రాంగం చెప్పింది. ఇతర జిల్లాల్లో తగ్గిందని చెప్పటం తప్ప వాటి వివరాలు లేవు.ఇది ఇక్కడితో ఆగిపోదు. తొలగించిన పేర్లు, కొత్తగా చేర్చిన పేర్లు విపక్షాలు జల్లెడపట్టి ఈసీ ప్రకటించిన తుది జాబితా దుమ్ము దులుపుతాయి. దేశమంతటా 'సర్' అమలు చేస్తామని సంబరంగా ప్రకటించటం కాదు... బిహార్‌లో తలెత్తుతున్న సందే హాలకు ఈసీ సమాధానం చెప్పాలి. పారదర్శకంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఈవీఎంలపై వచ్చిన సంశయాలను ఇంతవరకూ ఈసీ నివృత్తి చేయలేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచడానికి ఏం

# తిరుపతిని పేల్చేస్తామంటూ ఈమెయిల్

**మొదటిపేజీ తరువాయి** – ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. నగరాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పందిస్తూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు.ఈమెయిల్ బెదిరింపు విషయం తెలియగానే జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. కేవలం తిరుపతిలోనే కాకుండా, తిరుమల మరియు శ్రీకాళహస్తి వంటి ఇతర ప్రధాన పుణ్యక్షేత్రాల్లోనూ బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పలు రాష్ట్రాల్లో ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయి. అదే తరహాలో తిరుపతి జిల్లాకు కూడా బెదిరింపు వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకావద్దు. అనవసరమైన అపోహలను, ఊహాగానాలను నమ్మవద్దు," అని స్పష్టం చేశారు. పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఆయన వివరించారు.నేడు చెన్నైలోని సీఎం స్టాలిన్, నటి త్రిష నివాసాలకు కూడా బాంబు బెదిరింపులు రావడం తెలిసిందే.

# రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి** – వినతిపత్రాన్ని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారు. అదేవిధంగా, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బకాయిలను సకాలంలో విడుదల చేయడం ద్వారా రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య పాలన మరియు స్థానిక ప్రాతినిధ్యం దృష్ట్యా ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసిన వినతి పత్రంలో పొన్నం ప్రభాకర్ కోరారు. వినతి పత్రాన్ని పరిశీలించి కేంద్ర మంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్రంలో గత నెలలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. దసరా పండుగకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే విక్రయాలు అధికంగా నమోదయ్యాయి.సెప్టెంబర్ 29న రూ. 278 కోట్లు, 30న రూ. 333 కోట్లు, అక్టోబర్ 1న రూ. 86.23 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే 60 నుంచి 80 శాతం అధికంగా అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు.ఈ ఏడాది ఇప్పటి వరకు తెలంగాణ వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోల్చితే మద్యం విక్రయాలు 7 శాతానికి పైగా పెరిగాయని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల పథకానికి కేబినెట్ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి** – లాంఛనంగా ప్రారంభించనున్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.

**అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు**

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం



చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024-29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు**

ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

**మొదటిపేజీ తరువాయి** –

ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని సీఎంకు వివరించారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఈ రోజు సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.విద్యుత్ శాఖకు రూ.9 లక్షల ఆస్తి నష్టం: శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు రూ.9 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈలు శ్రీనివాస్, రవికుమార్ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో 11 పెద్ద విద్యుత్ స్తంభాలు, 7 చిన్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఎక్కడికక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయని తెలిపారు. 2 రోజుల నుంచి రాత్రి, పగలు పని చేస్తూ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ముంపునకు గురైన పంట పొలాలు: అదే విధంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార నదీ ఉద్ధృతంగా ప్రవహించడంతో 2 మండలాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నది ఉద్ధృతిని ఆముదాలవలస ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. వరద ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ఆమదాసలవలస నిర్వాసిత ప్రాంతానికి తరలిస్తామని గ్రామస్థులకు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో పెద్ద మాలపేట, అగ్రహారం, ఎరగాం, పాతపాడు, చిన్న కాకితాపల్లి, పెద్ద సబలాపురం వద్ద వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి.

# యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి

**మొదటిపేజీ తరువాయి** – ఎఫ్-16, చైనా తయారీ జె-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ తెలిపారు. ఈ చర్యలో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశామని అన్నారు. భారత సైనిక శక్తిని, కచ్చితత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ఆయన వ్యాఖ్యాని ంచారు.ఈ ఆపరేషన్‌లో భారత విమానాలు ధ్వంసమయ్యాయంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అది కేవలం పాకిస్థాన్ పౌరులను తప్పుదోవ పట్టించేందుకు పాక్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారం



అని కొట్టిపారేశారు. "మేం 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించాం. ఆ తర్వాత వారే (పాకిస్థాన్) కాల్పుల విరమణ కోసం అడిగారు" అని ఏపీ సింగ్ వివరించారు. దాదాపు 100 గంటల పాటు సాగిన ఈ ఘర్షణలో పాక్ క్షిపణులు, డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు.భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఘనత తనదేనని, వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో తానే దీనిని సాధించానని ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాయుసేన చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే సమయంలో, భవిష్యత్ యుద్ధాల స్వరూపంపై కూడా ఆయన హెచ్చరించారు. "తదుపరి యుద్ధం గతంలో జరిగిన వాటికి భిన్నంగా ఉంటుంది. మనం ఇప్పటి నుంచే భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. గత నెలలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు భవిష్యత్ యుద్ధాలను నిర్దేశిస్తాయని చెప్పిన విషయం తెలిసిందే.

# సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి** – సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశం :** ఈ వేడుకకు హాజరుకావాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మును దత్తాత్రేయ ఆహ్వానించారు. ఇతర షెడ్యూల్ కారణాలతో రాష్ట్రపతి ఈ వేడుకకు హాజరు కాలేక పోయినా సందేశం పంపారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించను న్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి అలయ్ బలయ్ పండుగను ప్రారంభించిన బండారు దత్తాత్రేయకు, తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశం పంపారు."ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తుంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను "అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని అన్నారు. అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమని తెలిపారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు."చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అంతా ఒక్కటే అనే భావనతో అందరూ కలిసి ముందుకు వెళ్తుంటారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం మహదానందంగా ఉంది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు అభినందనలు". **ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతకు ఉపయోగపడతాయి :** ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందరినీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు.దత్తాత్రేయ అజాత శత్రువు : పండుగల సీజన్‌లో ప్రధాని మోదీ మరో పండుగ ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జీఎస్టీ తగ్గించి ప్రజలకు అతి పెద్ద పండుగ ఇచ్చారన్నారు. జీఎస్టీ తగ్గించి నిజమైన అలయ్ బలయ్ మోదీ కల్పించారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ప్రేమిస్తారని కొనియాడారు. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని ఆయన చెప్పారు.20 ఏళ్లుగా నిర్వహించడం గొప్ప విషయం : ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని చాలా కొత్తగా ఉందని ప్రముఖ సినీనటుడు నాగార్జున చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు."2005 నుంచి ఇప్పటివరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడం బాగుంది. ఇలాంటి కార్యక్రమాలు మాకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుంది. దత్తాత్రేయతో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది, ఈ కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది." **పరస్పరం గౌరవించుకోవడం అవసరం :** అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమని అన్నారు.అలయ్ బలయ్‌లో అదిరిపోయే వంటకాలు : కార్యక్రమానికి హాజరైన అతిథులకు భోజనంలో తెలంగాణ స్పెషల్స్ వడ్డించారు. జొన్న రొట్టెలు, మక్కగారెలు, మాంసం కూర, తలకాయ, బోటి, కోడిపులుసు, చికెన్ ఫ్రై, పొట్టురొయ్యలు, బగారా, మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, చేపల పులుసు, సర్వపిండి, డబల్ రోటీ, ముంత

# కరూర్ తొక్కిసలాట ఘటన సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి** – మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ప్రమాదాన్ని పట్టించుకోకుండా పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడం, వాళ్ల ఆలోచనా ధోరణిని తెలియజేస్తోందని కఠినంగా వ్యాఖ్యానించింది.

**విజయ్ పట్ల అంత ఉదాసీనత ఎందుకు?**

కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది. 'కరూర్‌లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసింది. ఎక్కువ సంఖ్యలో వచ్చే ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా?' అని హైకోర్టు కార్యక్రమ నిర్వాహకులను, పోలీసులను ప్రశ్నించింది. ఇంత దారుణం జరిగిన తర్వాత కూడా మేం కళ్లు మూసుకుని ఉండ లేమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మరోవైపు టీవీకే నాయకులు బుస్సీ ఆనంద్, సీటీఆర్ నిర్మల్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలను రిజర్వ్ చేసినట్లు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ తెలిపారు.

**బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు**

తొక్కిసలాట ఘటనపై దాఖలైన పలు పిటిషన్లను విచారించిన మద్రాసు హైకోర్టు తమిళనాడులో బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు (ఎస్ఓపీ) రూపొందించే వరకు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కేటాయించిన ప్రదేశాలు మినహా జాతీయ రహదారులపై భేటీలకు అనుమతించబోమని తేల్చిచెప్పింది.

**సీబీఐ దర్యాప్తునకు నో**

మరోవైపు తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉందని గుర్తుచేసింది. ఇప్పుడే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని హితవు పలికింది. విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు మద్రాస్ హైకోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు వెల్లడించింది. తొక్కిసలాటపై ఇటీవల విజయ్ ఓ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ చాలా తీవ్రంగా స్పందించింది. సినిమాల్లోగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన పూర్తిగా విఫలమైందని తమ పార్టీకి చెందిన వార్తా పత్రిక సంపాదకీయంలో విమర్శలు గుప్పించింది. బాధిత కుటుం బాలకు తమ డీఎంకే ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ నటుడు విజయ్ ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వక పోవడాన్ని తప్పుపట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసు రుతూ, 41 మంది అమాయక ప్రజలు మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని డీఎంకే ఆరోపిం చింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తంచేసింది.

# అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత



**మొదటిపేజీ తరువాయి** – బండారు దత్తాత్రేయ అంటే బీజేపీ నాయకుడిగానో, గవర్నర్‌గానో కాకుండా పదిమందిని కలుపుకుని పోయే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అలయ్-బలయ్' కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ, 20 ఏళ్లుగా దత్తాత్రేయ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.దత్తాత్రేయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆయన కుమార్తె విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను రాజకీయాల్లో ఎదుగుతున్న క్రమంలో దత్తాత్రేయ గురించి చాలామంది తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఏదైనా పని కోసం దత్తన్న వద్దకు వెళితే వారి సమస్య కచ్చితంగా పరిష్కారమయ్యేదని అన్నారు.పండుగ అంటేనే పదిమంది కలవడమని, పండుగ అంటే పదిమందితో ఆనందాన్ని పంచుకో వడమని కవిత అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఇలాంటి వేదికను ఇరవై సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని కవిత అన్నారు. విజయ లక్ష్మి కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

సంపాదకీయం

# అష్టపదుల ఐరాస

'మానవాళి చరిత్రలో మున్నెన్నడు లేని రీతిలో మనం ఒక ఉమ్మడి భవితవ్యం ముంగిట ఉన్నాం. మనం కలిసికట్టుగా ఉంటేనే దాన్ని శ్రేయోదాయకంగా చేసుకోగలుగుతాం. ఇందుకు తోడ్పడేందుకే మనకు ఐక్యరాజ్యసమితి ఉన్నది' అని కోఫీ అన్నన్ పాతిక సంవత్సరాల క్రితం ఉద్ఘాటించారు. ఐరాస 80వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో ఆ ప్రపంచ సంస్థ ఏడవ ప్రధాన కార్యదర్శి మాటలు విశేష ప్రాసంగికత సంతరించుకున్నాయి. అతి భీకరమైన, అత్యంత వినాశనకరమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం (1939%-%45)తో కుదేలయిపోయిన దేశాలు శాంతి, శ్రేయస్సులకై అలమటిస్తున్న సమయంలో అమెరికా నేతృత్వంలో విజ్ఞులు, విద్వత్‌పరులు, రాజనీతిజ్ఞుల దార్శనికతతో ఐక్యరాజ్యసమితి ఉనికిలోకి వచ్చింది. ఎనిమిది దశాబ్దాల ప్రస్థానంలో ప్రపంచ శాంతికి ఇతోధికంగా తోడ్పడటంతో పాటు, యుద్ధ బీభత్సాలు, ప్రాకృతిక విపత్తుల బాధితులకు మానవతాపూర్వక సహాయచర్యలు చేపట్టడంలోను మానవ ఆరోగ్యాన్ని హరించివేస్తున్న అంటువ్యాధులు, ప్రాణాంతక రోగాల నిరోధానికి, పర్యావరణ సమతుల్యత, మానవహక్కుల పరిరక్షణకు, సాంకేతికతల ఆదాన ప్రదానాలకు ఐరాస సార్థకమైన కృషి చేసింది. ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన దాని అనుబంధ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా వందలాది కోట్ల ప్రజలకు ప్రాణరక్షకాలుగా ఉన్నాయి. మానవాళి భవిష్యత్తుకు ఒక ఆశాజ్యోతిగాప్రభవించిన ఈ సంస్థ ఇప్పుడు కాలం పదఘట్టనల కింద నలిగిపోతోంది. 21 వ శతాబ్ది ప్రపంచ పరిస్థితులకు ఐరాస వ్యవస్థ ముఖ్యంగా భద్రతామండలి అనుగుణంగా లేకపోవడం, గాజా, ఉక్రెయిన్ యుద్ధాలు, సంస్థ వ్యవస్థాపక లక్ష్యాలను అగ్రరాజ్యాలు పూర్తిగా ఉపేక్షించడం మొదలైన ధోరణులతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఐరాస ప్రభావశీలత, విశ్వసనీయత కోల్పోతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంలో కీలక పాత్ర వహించి, దశాబ్దాల పాటు దాని ప్రభావశీలతకు ప్రధాన ఆలంబనగా ఉన్న అమెరికాయే ఇప్పుడు ఈ ప్రపంచ సంస్థ మనుగడ ఇక్కట్లకు కారణమవుతోంది. ఇరవవయో శతాబ్దిలో వివిధ దేశాలలో తలయెత్తిన ఉద్యమాలు సమస్త మానవాళి సంక్షేమాన్ని కాంక్షించాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడుగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ వైఖరి అందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేసే దృక్పథాన్ని అమెరికా ఎందుకు అనుసరించాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. 2017లో తొలిసారి, 2025లో మలిసారి ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరాసకు అమెరికా అందించే ఆర్థిక సహాయాన్ని గణనీయంగా తగ్గించివేశారు. కీలక మైన ఐరాస ఏజెన్సీల నుంచి అమెరికాను ఉపసంహరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అమెరికా విధానాలు ఐరాస మనుగడనే దెబ్బ తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితిని నివారించేందుకు ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ ఈ ఏడాది మార్చిలో 'యుఎన్ 80 ఇనిషియేటివ్'ను ప్రారంభించారు. ఐరాసను ఆధునికీకరించి దాని ప్రభావశీలత, కార్యాచరణ సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంపొందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సంస్కరణ ప్రయత్నమది. ఈ సంస్కరణ సంకల్పాలలో ప్రధానమైనది భద్రతా మండలి విస్తరణ. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా మండలి విస్తరణ జరగని పక్షంలో ఐరాస తన ఉపయుక్తతను కోల్పోయే ప్రమాదమున్నది. ఇటువంటి సంభావ్యతను సైతం అమెరికా లక్ష్య పెట్టడం లేదు. భారత్ ఈ పరిస్థితుల్లో మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని కోరుకోవడం మాత్రమే కాకుండా ఐరాసలో తన ప్రభావ ప్రాబల్యాలను పెంపొందించుకోవడం యుక్తంగా ఉంటుంది. సంపద్వంతమవుతున్న భారత్ తన ఆర్థిక వనరులను ఉదారంగా ఐరాసకు వినియోగించి ఆ ప్రపంచ సంస్థను నిలబెట్టడం ద్వారా భారతీయ నాగరికతా ఆదర్శం వసుధైవ కుటుంబకంను అనుష్ఠానించడం ద్వారా మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలి. ఐరాసను ఉనికిలోకి తీసుకురావడంలో నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమన్ బ్రిటిష్ కవి టెన్నిసన్ అభిలషించిన 'పార్లమెంట్ ఆఫ్ మ్యాన్' ఆదర్శం నుంచి స్ఫూర్తి పొందారని ప్రతీతి. ప్రస్తుత ఐరాస ఆ ఆదర్శానికి ప్రతిరూపంగా లేదు. తదుపరి ప్రధాన కార్యదర్శి నియామకంలో ఒక మహిళను, మరీ ముఖ్యంగా ఆఫ్రికన్ విదుషీమణి లేదా రాజనీతిజ్ఞురాలును ఎంపిక చేయడం 'మానవుని పార్లమెంటు' దిశగా మొదటి అడుగు కాగలదు.

# విహార భూమిలో వలసల రగడ

బిహార్ అంటే విహార భూమి. బుద్ధుడు విహరించిన నేల. రోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ కుల, మతాలకు అతీతంగా మనిషికి గుర్తింపు ఇవ్వాలని బుద్ధుడు అవిశ్రాంతంగా బోధించిన జ్ఞానభూమి. మోక్షమైనా, నిర్వాణమైనా వ్యక్తి కృషి ద్వారానే లభిస్తుంది తప్ప గుడ్డి ఆరాధనతోనూ, యజ్ఞయాగాదులతోనూ రాదని బుద్ధుడు చెప్పింది బిహార్‌లోనే. మానవ విహారానికి ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని రెండున్నర వేల ఏళ్ల క్రితం బుద్ధుడు చెప్పిన చోటే ఇప్పుడు వలసలు, విహారాలపై రాజకీయాలు చెలరేగుతున్నాయి. రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో వలసల సక్రమాలు.. అక్రమాల చుట్టూనే ప్రచారం కేంద్రీకృతం అవుతోంది. సాక్షాత్తూ ప్రధానమంత్రి, హోంమంత్రి ఈ తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గతంలో బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసలను ప్రధాన సమస్యగా చేసుకుని ప్రచారం హోరెత్తింది. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. వలసలు సక్రమం అయినవైనా, అక్రమం అయినవైనా బిహార్ వాటికి ప్రధాన గమ్యస్థానం కాదు. బిహార్ లోపలికి వచ్చే వారి కంటే పొట్ట చేతపట్టుకుని బయటకి వెళ్లే వారే ఎక్కువ. 1830 నుంచి ఇప్పటివరకూ అదే కొనసాగుతోంది. నితీశ్‌కుమార్ 2005లో బిహార్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అభివృద్ధిపరంగా అద్భుతం జరుగుతోందంటూ ప్రచారం సాగుతున్నప్పటికీ వలసలు పోయే ప్రజల శాతంలో ఆ రాష్ట్రమే అగ్రస్థానంలో ఉంది. ఎక్కడైనా ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు ఉన్నచోటకే ప్రజలు వలసలు కడతారు. అవి అంతంత మాత్రం ఉన్నచోటుకు వెళ్లటం సాధ్యంకాదు. బంగ్లా అక్రమ వలసదారులు బిహార్‌ను ముంచెత్తుతున్నారని చెప్పటానికి అంకెలు, ఆధారాల కంటే.. ఒక వర్గం ప్రజల వల్లే సమస్యలన్నీ వస్తున్నాయని చెప్పటంలో రాజకీయ కోణమే కనిపిస్తోంది. ఆ వర్గాన్ని సంతృప్తిపరచే ధోరణితో రాజకీయాలు భ్రష్టుపట్టిపోతున్నాయని ఆరోపించటమూ కష్టం కాదు. కానీ అందుకు హేతుబద్ధమైన సమాచారాన్ని ఇవ్వటమే కష్టం! వలసల గురించి ప్రధానంగా మనకు లభ్యమయ్యే సమాచారం పదేళ్లకొకసారి జరిగే జనాభా లెక్కల వల్లే వస్తుంది. వీటికి తోడు జాతీయ నమూనా సర్వే సంస్థ (నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్%-% ఎన్ఎస్ఎస్ఓ) అందించే గణాంకాల వల్ల కూడా వలసల సమాచారం దొరుకుతుంది. ఈ రెండు మూలాల నుంచి వచ్చే సమాచారంలో చాలా పరిమితులు ఉన్నాయని బిహార్ వలసలపై పరిశోధించిన అమ్రితాదత్తా (హైదరాబాద్%-%ఐఐటీ) ఆధారాలతో వివరించారు. 2001 జనాభా లెక్కల ప్రకారం 79 లక్షల మంది పనుల కోసం బిహార్ నుంచి వెలుపలకు వెళ్లారు. 2011 నాటికి ఆ సంఖ్య కొంత తగ్గి 74.5 లక్షలకు చేరుకుంది. ఇలా తగ్గటానికి 2008లో ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణం. అసంఘటిత రంగంపై దీని ప్రభావం అధికంగా పడింది. కార్మికుల్లో అసంఘటిత రంగంలో ఉన్న వారే (85%-%90%) ఎక్కువ. బిహార్ వలస కార్మికులు అధికంగా ఉపాధి పొందేది ఈ రంగంలోనే. ఆనాటి ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే మన జీడీపీని పరిశీలిస్తే సరిపోతుంది. 2007%-%08లో మన జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) 9.3 శాతం ఉంటే ఆర్థిక సంక్షోభం వల్ల అది 6.7 శాతానికి పడిపోయింది. రెండున్నర శాతం జీడీపీ తగ్గిపోవటం మామూలు విషయం కాదు. ఒడిదుడుకులు ఎన్ని ఉన్నా బిహార్‌కు వలసలు కీలకంగా మారిపోయాయి. గ్రామీణ బిహార్‌లో ప్రతి అయిదుగురిలో ఒకరు వలస కార్మికుడిగా పనిచేసే వారే కనపడతారు. కొన్ని గ్రామాల్లో చేసిన సర్వేల్లో వలస కార్మికులు ఉన్న కుటుంబాలు 64.9 శాతం ఉన్నట్లు లెక్కలు తేలాయి. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రజలు వస్తున్నారు. దీన్ని కాదనలేం. సుదీర్ఘ సరిహద్దు ఉండటంతో పాటు వందల ఏళ్ల పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధ, బాంధవ్యాలు వలసలను ప్రభావితం చేస్తున్నాయి. అక్రమంగా వలసలు వచ్చిన వాళ్లు ఎంతమంది అనటానికి ప్రభుత్వం దగ్గర లెక్కలు పక్కాగా లేవు. బిహార్‌కు సంబంధించి అదింకా నిజం. బిహార్‌లోని ఉద్యోగాలు, వనరులను బంగ్లా ముస్లింలు కొల్లగొడుతున్నారనటానికి అక్కడి ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్వంత ప్రజలు ఎక్కువగా వలసలు పోయే పరిస్థితులు ఉన్నచోట అది సాధ్యమయ్యే పనికాదు. రాజకీయ ప్రచారానికి వాస్తవాలతో పని ఉండదు కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది. దీనికి ఏ పార్టీ మినహాయింపు కాదు. ఓట్ల చోరీవల్లే అధికారాన్ని అందుకోలేక పోయామని





రాహుల్‌గాంధీ చేస్తున్న ప్రచారం కూడా ఒకరకంగా అలాంటిదే. ప్రచారాలకూ వాస్తవాలకూ ఎంతో దూరం ఉంటుందనటానికి అస్సాంలో పౌరుల జాతీయ పట్టిక (నేషనల్ రిజిష్టర్ ఆఫ్ సిటిజెన్స్%-% ఎన్ఆర్‌సీ) వ్యవహారాన్ని చూస్తే అర్థం అవుతుంది. 1971 ముందు నుంచీ అస్సాంలో నివసిస్తున్నట్లుగా సాక్ష్యాధారాలు సమర్పించిన వారినే ఎన్ఆర్‌సీలో చేరుస్తామని ప్రకటించి ఆ మేరకు కసరత్తును అక్కడ పూర్తిచేశారు. 19.06 లక్షల మంది సాక్ష్యాధారాలను సమర్పించలేక పోయారు. అంటే అస్సాం జనాభాలోని 3.3 కోట్లమందిలో 6 శాతం మంది దగ్గర అవసరమైన పత్రాల్లేవు. అట్లా లేని వారందరూ ముస్లింలే అయివుంటే అక్రమ వలసదారులందరూ ఆ వర్గం వారేనని చెప్పటానికి ఆస్కారం ఉండేది. పత్రాలను సమర్పించలేని వారి సమాచారాన్ని మతాలవారీగా ప్రకటిస్తే అసలు విషయం బయటపడేది. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. వివిధ అనధికార అంచనాల ప్రకారం 12 లక్షల మంది హిందువులు (63%) సాక్ష్యాధారాలను సమర్పించలేక పోయారు. ఈ 12 లక్షల మందికీ పౌరసత్వాన్ని కల్పించటానికే పౌరసత్వ చట్టానికి 2019 డిసెంబర్‌లో సవరణను తీసుకువచ్చారు. ఇది తీవ్ర వివాదానికి కారణమైంది. మతాన్ని బట్టి పౌరసత్వాన్ని కల్పించటం రాజ్యాంగానికి విరుద్ధమైందని పేర్కొంటూ పెద్ద ఆందోళనలూ తలెత్తాయి. ముస్లింలు మినహా మిగతా భారతీయ మతాలకు ఆశ్రయమిచ్చే దేశమేదీ ప్రపంచంలో లేకపోవటంతో ఆ సవరణను చేపట్టామని ప్రభుత్వం సమర్థించుకున్నా, అది రాజ్యాంగబద్ధంగా లేదని చెప్పటానికే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. దేశవిదేశాల్లో ఇదే అభిప్రాయం వ్యక్తమైంది. పత్రాల్లేని అస్సాం ముస్లింలకు పౌరసత్వం కల్పించటానికి ఇతర ముస్లిం దేశాలు ముందుకు రాకపోతే పరిష్కారం ఏమిటి అన్న దానికి ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. ఏడు లక్షల మంది ముస్లింలను బంగ్లాదేశ్ అక్కున చేర్చుకుంటుదని కోరుకోవటం అత్యాశే అవుతుంది. అస్సాంలోనే ఈ పరిస్థితి ఉంటే బెంగాల్‌లో ఎన్ఆర్‌సీని రూపొందిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం! బంగ్లా నుంచి తరలి వచ్చిన హిందువులందరూ అనుమతులన్నీ తీసుకుని భారత్‌లోకి అడుగుపెట్టారని చెప్పలేం. పత్రాల్లేని హిందువుల సంఖ్య అక్కడ చాలా ఎక్కువగా ఉండొచ్చు. బంగ్లాదేశ్‌లో 1951 నాటికి హిందువులు 92,39,603 మంది ఉంటే, 2022 నాటికి ఆ సంఖ్య 1,31,30,109కి పెరిగింది. 1947 నుంచి దాదాపు కోటిమందికి పైగా హిందువులు భారత్‌కు దఫదఫాలుగా తరలివచ్చిన తర్వాత కూడా ఈ పరిస్థితి ఉంది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినప్పుడూ, మతాల మధ్య వైషమ్యాలు పెరిగినప్పుడూ హిందువులు ఏదోరకంగా సరిహద్దులు దాటటానికే ప్రయత్నించారు. అందులో సఫలమైన వారి సంఖ్య గణనీయంగానే ఉంటుంది. పక్షపాతం లేకుండా లెక్కలు తీస్తే పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపురల్లో చాలామంది పత్రాల్లేని వారు తేలతారు. బిహార్‌లోకి అక్రమంగా వస్తున్న విదేశీ వలస కార్మికుల సంఖ్య ఎంతైనప్పటికీ ఆ సమస్యను రాజకీయంగా పెద్దది చేసే అవకాశం ఉండొచ్చు. కాదనలేం. కానీ అక్కడ నుంచి దేశవిదేశాల్లోని పలు ప్రాంతాలకు వలస కార్మికులుగా బిహార్ ప్రజలు ఎందుకు తరలివెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్న ప్రశ్నే కీలకమైంది. రబ్బరు, చెరకు తోటల్లో పనిచేయటానికి కరేబియన్, గయానా, సొరినామ్, ట్రినిడాడ్ అండ్ టొబాగో, ఫిజీ, మారిషస్‌లకు ఒప్పందపు కూలీలుగా బిహారీలను 1830ల్లో తీసుకువెళ్లారు. ఆ తర్వాత కొన్నేళ్లకు అస్సాం టీతోటల్లో పనిచేయటానికీ తరలించారు. కలకత్తా కార్మిక అవసరాలకు బిహారీలు కావాల్సి వచ్చారు. వందేళ్లపాటు అస్సాం, బెంగాల్‌లకు బిహారీ కార్మికుల యాత్ర కొనసాగింది. కలకత్తా కేంద్రంగా నడిచిన పారిశ్రామిక అభివృద్ధి 1930ల్లో మందగించింది. అదే సమయంలో అస్సాం టీతోటల్లో పనికి గిరాకీ తగ్గింది. దాంతో తూర్పు దిక్కుకు బిహారీల వలసలు సన్నగిల్లాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతా బిహార్‌లో పారిశ్రామికాభివృద్ధి పెద్దగా జరగలేదు. ఉమ్మడి బిహార్‌లోని ఖనిజ సంపద దండిగా ఉన్నా దాన్ని సబ్సిడీ రేట్లకు ఇతర ప్రాంతాలకు తరలించాల్సి రావటంతో స్థానిక అవసరాలకు ఉపయోగించుకోలేక పోయారు. 1960, 1970ల నాటి సస్యవిప్లవమూ బిహార్‌లో ప్రభావమూ చూపలేదు. ఆ విప్లవం పుంజుకున్న పంజాబ్, హర్యానా ప్రాంతాలకు బిహారీలు వలస కార్మికులుగా తరలివెళ్లారు. విస్తరిస్తున్న దేశ రాజధాని ఢిల్లీ అవసరాలకు బిహారీలు పెద్దఎత్తున అవసరమయ్యారు. ముంబాయికీ వెళ్లారు. ఆ వలస కార్మికులను వ్యతిరేకిస్తూ, అడపాదడపా వారిపై దాడులు చేస్తూ, విద్వేషాన్ని చిమ్ముతూ శివసేన బలం పుంజుకుంది. ఆర్థిక సంస్కరణలు మొదలైన తర్వాత దక్షిణాదికీ బిహారీ వలసలు విస్తరించాయి. వలసలు గ్రామాల్లో చాలా మార్పులను తెచ్చాయి. 50శాతం పైగా ఆదాయాన్ని వలస కార్మికులు గ్రామాల్లోని కుటుంబ అవసరాలకు పంపుతున్నారు. కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితి సాపేక్షికంగా మెరుగుపడింది. గ్రామాలతో పోల్చితే కుల ఆధిక్యతల అహంకారం లేని నగరాల్లో తమకు గౌరవప్రద జీవితం లభిస్తోందని బిహార్ వలసకార్మికులు భావిస్తున్నా చిట్టచివరికి సొంత చోటుకు చేరుకోవాలన్న తపన మాత్రం తగ్గటం లేదు. కుటుంబాలకు దూరంగా ఉండటం, అధికశ్రమతో ఆరోగ్యం దెబ్బతినటం, పని ప్రాంతంలో పరాయివారిగానే చూడటం వాళ్ల మనస్సులను సొంతూళ్ల వైపు లాగేలా చేస్తోంది. కరోనా సమయంలో కాలిబాట పట్టిన లక్షలాది వలసకార్మికులే దీనికి నిదర్శనం. కార్మిక వలసల్లేకుండా, వారి శ్రమలేకుండా ఈనాటి ఆర్థిక వ్యవస్థ రథచక్రాలు కదలవు. వనరులనూ, ఉద్యోగాలనూ కొల్లగొడుతున్నారంటూ వలస కార్మికులకు మతం రంగు పూయటం, విదేశీముద్ర వేయటం వైమనస్యాలను పెంచటానికి మాత్రమే పనికివస్తుంది. ఎన్ని ముద్రలు వేసినా వలసకార్మికులు చిందించిన చెమటచుక్కల ప్రవాహాల నుంచే మన సంపదలు పెరుగుతున్నాయి. మన నగరాలు కళకళలాడుతున్నాయి. మన భవనాల్లో సొగసులు కుదురుకుంటున్నాయి.

# సద్భావన నిర్మాణశక్తి

అది 1961వ సంవత్సరం. కబడ్డీ బాగా ఆడేవారు సంఘ్ శాఖలో ఉన్నారని, శరీర దారుఢ్యం కోసం వారు నిత్యం ఆటలు ఆడుతుంటారని తెలిసి అక్కడకు వెళ్లాను. ఆ సమయంలో నాకు స్ఫూర్తిప్రదాత అయిన భోగాది దుర్గాప్రసాద్ అక్కడే ఉన్నారు. నన్ను కూడా ఆడమని ప్రోత్సహించారు. అయితే అది బయటవారికి కాదేమో అనుకున్న నాకు, 'ఇక్కడ అలాంటి భేదభావాలేం ఉండవు, ఎవరైనా ఆడొచ్చు' అని






తెలిపారు. ఆ స్ఫూర్తి నన్ను ఆకట్టుకుంది. తర్వాత సంఘ్ సభ్యునిగా మారి, మార్గదర్శనం పొందాను. ఈ అడుగు నన్ను విశాలమైన ఆలోచనల దిశగా ముందుకు నడిపింది. ఒక్క మాటలో చెప్పాలంటే జీవితంలో నా ఉన్నతికి సంఘం ఇచ్చిన సంస్కారం, సంఘం నేర్పిన జాతీయ భావం, సామాజిక ఐకమత్యం, వ్యక్తిగత సౌశీల్యం పెంచుకోవడమే కారణమని సగర్వంగా చెప్పగలను. నేనే కాదు ప్రధాని నరేంద్ర భాయ్ మోదీ మొదలుకుని ఎందరో కేంద్రమంత్రుల ఎదుగుదలకు సంఘ్ ఇచ్చిన సౌశీల్యం, ప్రేరణే ప్రధాన కారణం.

ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరమ్

భగవద్గీతలో 12వ అధ్యాయంలోని ఈ శ్లోకంలో త్యాగం గొప్పతనాన్ని గురించి పరమాత్ముడు వివరించారు. 'అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని ఈ శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ మనకు కనిపించదు. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వంతో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమనంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. భారతీయ మూలాల్లో బలంగా విస్తరించిన సంస్కృతి విలువలను తెలియజేస్తూనే జాతీయ సమైక్యత, నైతిక విలువలు, సామాజిక సామరస్యం వంటి అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఆరెస్సెస్ ఓ శతాబ్దాన్ని పూర్తి చేసుకుంది. సంఘ్ కృషి కారణంగా దేశభక్తి ఒక ప్రాథమిక విలువగా అభివృద్ధి చెందిందని చెప్పడానికి గర్విస్తున్నాను. 'సహనావవతు' అనే సూత్రాన్ని అనుసరించి లక్షలాది మంది కలిసి పనిచేసే స్ఫూర్తి మనసుల్లో విస్తరింపజేసింది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. స్వాతంత్ర్యం ముందు కాలం నుంచి ఆరెస్సెస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్, ఆ తర్వాతి సంఘచాలక్ గురు గోల్వాల్కర్ దేశ సమగ్రతను కాపాడేందుకు విశేషంగా కృషి చేశారు. ఆరెస్సెస్ శాఖల్లో వ్యక్తిగత నైతిక విలువలకు, క్రమశిక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారు. సాధారణ జీవనం గడుపుతూ, సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశమంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. యాభై ఏళ్ల క్రితం దేశంలో ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ చీకటి అధ్యాయం. లక్షమందికి పైగా ప్రతిపక్ష శ్రేణులు, స్వేచ్ఛ కోసం నినదించిన విద్యార్థులు, యువత, ఆరెస్సెస్ వంటి సంస్థల కార్యకర్తలతో జైళ్లను నింపేశారు. వారిలో విద్యార్థి నాయకుడినైన నేనూ ఉన్నాను. హద్దుల్లేని ప్రభుత్వ నిర్బంధాలు కొనసాగాయి. 'ప్రాథమిక హక్కులు అమల్లో లేనందున ప్రభుత్వం ఎవరినైనా కాల్చి చంపినా కోర్టులు ప్రశ్నించలేవ'ని అంటూ ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలో ప్రభుత్వ అటార్నీ జనరల్ వాదించారంటే ఎటువంటి నిరంకుశ వ్యవస్థ కొనసాగిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాక ఇందిరాగాంధీ నిషేధించిన తొలి ప్రజాసంస్థ ఆరెస్సెస్. 1975 జూన్ 30న నాటి ఆరెస్సెస్ సర్ సంఘచాలక్ బాలాసాహెబ్ దేవ్‌రస్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అదే ఏడాది జూలై 4న ఆరెస్సెస్‌ను నిషేధించారు. దీంతో ఆరెస్సెస్ స్వయం సేవకుల ఇళ్లే ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమానికి కేంద్రాలుగా మారాయి. దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాల నేతలు జైళ్లకు, ఇళ్లకు పరిమితమైనప్పుడు ఆరెస్సెస్ ప్రపంచంలోనే అతిపెద్ద నిరసన ఉద్యమం నిర్వహించింది. జైళ్లలో ఉన్నవారిలో అత్యధికులు ఆరెస్సెస్, సంబంధిత సంస్థలకు సంబంధించినవారే. నవంబర్, 1975లో జరిపిన సత్యాగ్రహ ఉద్యమంలో 45వేల మంది (ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఇంకా ఎక్కువే ఉంటుంది) అరెస్ట్ అయితే, ఇతర సంస్థలకు చెందినవారు నాలుగోవంతు ఉన్నారు. రాజకీయాల పరిధిని మించి చూడలేని వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. 'దృఢమైన భారతదేశ నిర్మాణం అంటే అన్ని మతాల ప్రజలు' అని సంఘ్ విశ్వసిస్తోంది. ఈ విషయం ప్రస్తుత సర్ సంఘచాలక్ డా. మోహన్ భగవత్ మాటల్లో చెప్పాలంటే 'మనకు సమాజంలో సద్భావన అవసరం'.

సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యంతు మా కశ్చిద్దుఃఖ భాగ్భవేత్
ఓం శాంతిః శాంతిః శాంతిః

అన్న శాంతి మంత్రం స్ఫూర్తితో... ప్రజలందరి సుఖసంతోషాలు, ఆరోగ్యం, శుభాలు, ఆనందం కోసం ఆరెస్సెస్ భవిష్యత్ భారత నిర్మాణంలో, తిరిగి విశ్వగురువుగా దేశాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను. ప్రత్యేకించి యువతరం సంఘ్ నుంచి స్ఫూర్తి పొంది, సంఘ్ శాఖలకు వెళ్లి, శరీర దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని, సామాజిక చైతన్యాన్ని పొంది... వికసిత భారత నిర్మాణానికి చోదకశక్తులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.

## లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు పది రోజులు పాటు ఘనంగా నిర్వహించారు.



వరదయ్యపాలెం **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం వరదయ్యపాలెం, గోవర్ధనపురం, లోకా ఫౌండేషన్ కార్యాలయం (బిల్వ) లో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు అత్యంత వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. శ్రీ దుర్గాదేవి అమ్మవారిని శ్రీ సువర్ణ కవచ దుర్గా దేవి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, శ్రీ గాయత్రి దేవి, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ కామాక్షి దేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ మహిసాసుర మర్ధిని, శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలతో వేద పండితులు శ్రీ మోహన్ స్వామి పూజలు, మన గ్రామస్థుల కోలాటాలు, నృత్య ప్రదర్శనలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పూజలకు వరదయ్యపాలెం గ్రామ ప్రముఖులు పలువురు ఉభయ కర్తలుగా పాల్గొన్నారు. చివరి రోజైన 02.10.2025 నవ దుర్గల ఊరేగింపు, రాజరాజేశ్వరి అమ్మవారి పూజలతో పాటు , భరత నాట్యం, పిల్లల దసరా వేషాలతో తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలలో వరదయ్యపాలెం గ్రామ ప్రజలతో పాటు పరుసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో లోకా ఫౌండేషన్ ప్రతినిధులు ఆచార్య శ్రీ ఆనంద గిరి, శ్రీ లక్ష్మి దాసజీ, శ్రీ లోకేష్ దాసజీ,శ్రీ అరుణ్ దాసాజీ, శ్రీ సునీల్ జి శ్రీ బొప్పన రమేష్, సేవక్ శ్రీమతి కళ్యాణి, రమణ, శ్రీకాంత్ సిబ్బంది శ్రీ శరత్, శ్రీ వాసు, శ్రీ దిలీప్ శ్రీ ఖాదర్ బాషా, తదిరులు పాల్గొన్నారు....

## కూటమి ప్రభుత్వంలో పేదల విద్యకు పెద్దపీట.

-ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి

- హైస్కూల్ ప్లస్ ల్యాబ్ గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ.

- నారాయణవనం హైస్కూల్ ప్లస్ కు రూ.68.30 లక్షలు మంజూరు.





సత్యవేడు **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : కూటమి ప్రభుత్వం పేదల విద్యకు పెద్దపేట వేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం నారాయణవనం హై స్కూల్ ప్లస్ లో మూడు ల్యాబ్ గదులకు రూ.68.30 లక్షలతో నూతన భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్ష క్రింద నారాయణవనం హైస్కూల్ ప్లాస్ లో ల్యాబ్ గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.68.30 లక్షలు మంజూరు చేసిందన్నారు.ఇదేవిధంగా నియోజకవర్గంలోని మిగిలిన అన్ని హై స్కూల్ ప్లస్ పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సమగ్ర శిక్ష అధికారులకు సూచించారు.అలాగే పిచ్చాటూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.ఇప్పటికే ఈ సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించానని త్వరగా నిధులు కేటాయించి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ ఆర్.డి యాకాంబరం, మాజీ ఎంపీపీ గోవింద స్వామి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమింపబడిన ఖాదీ బోర్డ్ సీఈవో కట్టా సింహాచలం.



విజయవాడ **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమింపబడిన ఖాదీ బోర్డ్ సీఈవో కట్టా సింహాచలం.

## గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యం కీలకం : డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు

-గ్రామ సభలు ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించే వేదికలు.



వరదయ్యపాలెం **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : గాంధీ జయంతి ని పురస్కరించుకొని, అక్టోబర్ 03,ఈరోజు పంచాయతీల్లో నిర్వహించబడే గ్రామసభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు పిలుపునిచ్చారు .గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు గ్రామసభల్లోనే తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఆలోచన, అభిప్రాయాలను గ్రామసభలో వ్యక్తం చేయడం ద్వారా పారదర్శక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. "గ్రామస్థుల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుఇవన్నీ గ్రామసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటేనే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు.ప్రజలంతా సమగ్రంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామసభను కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించే వేదికగా చూడాలని గుత్తి త్యాగరాజు సూచించారు.అలాగే, గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు గ్రామ ప్రజలు తమ సమస్యలకు పరిష్కారాలు పొందగలరని గుర్తుచేశారు. "ప్రతి ఒక్కరి హాజరు, ప్రతి ఒక్కరి సూచన గ్రామ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఎంతో విలువైనది" అని ఆయన అన్నారు.

## మీ.బంగారు నగలు తాకట్టులో ఉన్నాయా...

జె ఎస్ బ్రదర్స్ గోల్డ్




కడప **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : మీ బంగారు నగలు తాకట్టు లో ఉన్నాయా ఉంటే మీ బంగారానికి తక్షణమే నగదు పొందడం మా వాగ్దానం అని జెఎస్ బ్రదర్స్ గోల్డ్ ఫౌండర్ జ్యోతీశ్వర నాయుడు అన్నారు. కడప నగరం వై జంక్షన్ కొత్త బస్టాండ్ రోడ్, జూడియో షోరూమ్ ఎదురుగా, వివేకానంద నగర్ మెయిన్ రోడ్డు లో జేఎస్ బ్రదర్స్ గోల్డ్ ను ఫౌండర్ జ్యోతీశ్వర నాయుడు పూజా కార్యక్రమంతో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మీ బంగారు నగలు తాకట్టులో ఉన్నాయా బ్యాంకులలో అయినా, గోల్డ్ లోన్ కంపెనీలలో అయినా ఏ ఇతర ప్రైవేట్ సంస్థలైన ఉంటే ఆందోళన అవసరం లేదు, మేము మీ బంగారని విడిపించి అదే రోజు ఉన్న మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేసి వెంటనే నగదు చెల్లిస్తామన్నారు. మా ప్రత్యేక సేవలు పాత బంగారం కొనుగోలు అత్యధిక మార్కెట్ ధర హామీ తాకట్టు బంగారం విడిపింపు తక్కువ సమయంలో సులభ పరిష్కారం, పాతది కావచ్చు, విరిగినది కావచ్చు, వాడిన బంగారం కావచ్చు, మేము ఏ రూపంలోనైనా కొనుగోలు చేస్తాం. ఆలస్యం లేకుండా తక్షణమే నగదు చెల్లిస్తామన్నారు. 100శాతం నమ్మకమైన పారదర్శక లావాదేవీలు తక్కువ డాక్యుమెంటేషన్ ఆధార్, పాన్ మాత్రమే సరిపోతుందన్నారు. పూర్తిగా సురక్షితమైన ప్రాసెస్ నమ్మకం విశ్వాసమే మా బలం,



ఆటోమేటిక్ ప్రక్రియ ఎలాంటి మనిషి జోక్యం లేకుండా దాచిన చార్జీలు లేవు క్లియర్ ఫెయిర్ లావాదేవీలు అధునాతన కస్టమర్ సర్వీసు స్నేహపూర్వక సిబ్బంది ప్రొఫెషనల్ సపోర్ట్ బంగారం నిజమైన స్వచ్ఛత పరీక్ష ప్యూరిటీ టెస్ట్ రేలాది కస్టమర్ల విశ్వాసంతో ముందుకు సాగుతున్న అనుభవం, భద్రత కూడిన లావాదేవీలు గౌరవంతో కూడిన సేవలు నమ్మకామే మా సంపద బంగారు మే మా బాధ్యత అంటూ ముందుకు సాగుతున్న అన్నారు. మా సేవలు కడప నగర ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆవుల వెంకటరమణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి వైద్యుల సమ్మెకు ఆశా యూనియన్ మద్దతు.

వైద్యుల సమస్యలు పరిష్కరించాలి.

సమ్మె నువిరమింపజేయండి.

ప్రజల ప్రాణాలను కాపాడాలి.

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్.




కడప **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు చేస్తున్న సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ అనుబంధం) కడప జిల్లా సమితి సంపూర్ణమైన మద్దతును ప్రకటించింది. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు యు. మరియమ్మ, కే కల్పన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల పీజీ ఇన్ సర్వీసును కొనసాగించాలని, ట్రైబల్ అలవెన్స్, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కాల పరిమితితో కూడిన ఉద్యోగోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్న తరువాత పీహెచ్సీలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక రిజర్వేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అర్హత సాధించేందుకు ఇన్ సర్వీస్ కోటను క్లినికల్ కోటాలో 30శాతం నాన్ క్లినికల్ కోటాలో 50 శాతం అమలు చేసే వారిని తెలిపారు. ప్రభుత్వం దీన్ని సవరిస్తూ క్లినికల్ లో 15శాతం నాన్ క్లినికల్ కోటాలో 30 శాతానికి కుదించిందన్నారు. పీజీ పూర్తి చేసిన వైద్యుల ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోట పునరుద్ధరణ, నిర్దిష్ట కాల పరిమితిలో ప్రమోషన్లు, గిరిజన,సంచార చికిత్స అలవెన్సులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించి సమ్మెను విరమింప చేసి రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. వైద్యుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీఅనుబంధం) కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వైద్యులు చేస్తున్న ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రత్యక్ష ఆందోళనకు వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వం కళ్లు తెరిచి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి బాలకులాయమ్మ, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా వైరస్ ఆర్ఎస్ఎస్" కు మోడీ రాజముద్ర

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



కడప **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : భారతదేశానికి వందేళ్ళ పాటు పట్టిన పీడ, ప్రజల కు ఒక ప్రమాదకర వైరస్ లా మారిన రాష్ట్రీయ స్వయంసేవక్ పేరిట ఒక పోస్టల్ స్టాంపు, వంద రూపాయల నాణేన్ని మత విద్వేష పాలకుడు నరేంద్ర మోడీ విడుదల చేయడం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ , ఒక చీకటి రోజుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు .కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందేళ్ల భారతదేశాన్ని మతవిద్వేషంతో ముక్క చెక్కలు చేసిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను కీర్తిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అత్యంత హీనమైన ఈ చర్య కు పాల్పడిన ప్రధాని నరేంద్ర మోడీ నీ చట్టపరంగా శిక్షించిన తక్కువేనన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక మతరక్కసి సంస్థగా దేశం మరిచిపోలేని నేరాలు, ఘోరాలు చేసిందని ఆరోపించారు. మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే, గోల్వాల్కర్ ఇతరులు ఆర్ఎస్ఎస్ కు చెందిన వారే అనే నిజం బహిరంగ రహస్యం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు కొమ్ము కాస్తూ దేశ విరోధులుగా వ్యవహరించారన్నారు. భారత రాజ్యాంగం, జాతీయ పతాకం, ప్రజాస్వామ్యం, భిన్నత్వంలో ఏకత్వం ను పూర్తిగా వ్యతిరేకించే ఆర్ఎస్ఎస్ సంస్థను స్వాతంత్ర్య పోరాటం చేసినట్లు మోడీ కీర్తించడం సిగ్గుచేటు అన్నారు . దేశాన్ని హిందూ, ముస్లింల పేరిట విడగొట్టి దేశ సమగ్రత, సుస్థిరత, శాంతిభద్రతలను సర్వనాశనం చేసిన సంస్థకు ఈరోజు నరేంద్ర మోడీ ప్రతినిధిగా మారడం దారుణమన్నారు, 2002 సంవత్సరంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ, హోం మంత్రిగా అమిత్ షా ఇద్దరు కలిసి ఆర్ఎస్ఎస్ ద్వారా ముస్లింలపై మారణ హోమం చేశారన్నారు. ఇందుకు బిల్కిస్ భాను పై అత్యాచారం చేయడం వంటి అమానవీయ ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. 1992 వ సంవత్సరంలో బాబ్రీ మసీదును విధ్వంసం చేసి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో తుడిచిపెట్టిన అత్యంత దరిద్రపు సంస్థ గా ఆర్ఎస్ఎస్ నిలచిందన్నారు. ప్రపంచంలో నేర, ఘోర క్రిమినల్ సంస్థ ఆర్ఎస్ఎస్ మాత్రమేనని దుయ్యబట్టారు. వందేళ్లపాటు దేశాన్ని అస్థిరతపాలు చేసిన సంస్థను ఒక స్వచ్ఛంద సంస్థగా మోడీ పేర్కొనడం అతడి దిగజారుడుతనానికి, మూర?త్వానికి నిదర్శనమన్నారు. నరేంద్ర మోడీ లాంటి మత విద్వేష పాలకుడు, దుర్మార్గుడు ప్రధాని కావడం మన దేశం చేసుకున్న ఖర్మగా వర్ణించారు. 1948 వ సంవత్సరంలో మహాత్మా గాంధీని పొట్టనబెట్టుకున్న అనంతరం అప్పటికేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వయంగా ఆర్ఎస్ఎస్ పై నిషేధం విధించారన్నారు. 1992వ సంవత్సరంలో బాబ్రీ మసీదు విధ్వంసం చేసి దేశ శాంతి భద్రతలకు పెనుముప్పుగా మారిన ఆర్ఎస్ఎస్ను మరోసారి నిషేధించారన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రమాదకర ఉగ్రవాద సంస్థగా ఆర్ఎస్ఎస్ను అగ్రరాజ్యమైన అమెరికా ఎప్పుడో ప్రకటించింద న్నారు. ఈ విధంగా కేవలం ముస్లింలే లక్ష్యంగా చేసుకొని హత్యలు ,అత్యాచారాలు దోపిడీలు ,లూటీలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ ను ఎన్ డి ఏ ప్రభుత్వం వెనకేసుకొరావడం అత్యంత దారుణం అన్నారు .తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్ఎస్ఎస్ను ఒక దేశభక్తి సంస్థగా కీర్తించడం వారి దగుల్బాజీ రాజకీయం, దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. చట్టసభల్లో అవసరమైన సందర్భాల్లో బిజెపికి ఓటు వేసి నంగనాచిలా మాట్లాడే వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి కూడా దేశానికి వెన్నుపోటుదారు గా మారిపోయాడ న్నారు. ఈ విధంగా నేరాలు ,ఘోరాలు చేస్తున్న రక్తపుటేరు చరిత్ర కలిగిన ఆర్ఎస్ఎస్ ను ప్రత్యక్షంగా రాజముద్ర వేసి , దాని పట్ల ఎంతో విధేయత చూపిస్తున్న నరేంద్ర మోడీ దేశద్రోహ ద్రోహానికి పాల్పడ్డాడని విమర్శించారు. దొంగ ఓట్లతో గద్దెనెక్కి దొంగ ప్రభుత్వాలు నడుపుతున్న నరేంద్ర మోడీ, అమిత్ షా ఆర్ఎస్ఎస్ ను ప్రజలు దేశం నుండి తరిమికొట్టే సమయం ఆసన్నమైనట్లు హెచ్చరించారు.

# చంద్రబాబు దళిత ద్రోహి

- కూటమి సర్కార్‌లో దళితులపై నిత్యం దాష్టీకాలే
- దీనిలో భాగంగానే చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు
- ఈ ఘటనకు కారణమైన టీడీపీ నేత సతీష్ నాయుడిని అరెస్ట్ చేయాలి
- రాష్ట్రంలో దళితుల గ్రామ బహిష్కరణలు...
- అంబేద్కర్ విగ్రహాలకు అపచారం నిత్యకృతమైంది
- విజయవాడ అంబేద్కర్ స్మృతి వనంకు లైటింగ్ తీయించిన ఘనుడు చంద్రబాబు

మండిపడ్డ మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మెన్ పులి సునీల్ కుమార్ .



కడప **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని, అంబేద్కర్ భావజాలంపై టీడీపీ ఆది నుంచి విషం చిమ్ముతోందని పులి సునీల్ కుమార్ మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ ఆయన మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు పాలనలో నిత్యం దళితులపై దాష్టీకాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అపచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ మూకలు నిప్పు పెట్టాయని అన్నారు. ఈ ఘటనకు కారకుడైన టీడీపీ నేత సతీష్‌నాయుడిని తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే. గతంలో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టకూడదని టీడీపీ నేత సతీష్ నాయుడు అడ్డుకున్నాడు. అయినా స్థానికంగా ఉన్న దళితులు ధైర్యంగా ముందుకు వచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని ఓర్వలేక సతీష్ నాయుడు, అతడి అనుచరులే అర్ధరాత్రి సమయంలో ఈ విగ్రహానికి నిప్పు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత దళితులపై జరుగుతున్న దాడులు, దాష్టీకాల కొనసాగింపులో భాగంగానే ఈ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని దగ్ధం చేశారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉండి 'దళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా' అంటూ దళితులను కించపరిచేలా మాట్లాడారు. దేశమంతా దసరా ఉత్సవాల్లో అమ్మవారికి పూజలు చేస్తుంటే, వెదురుకుప్పం మండలంలో దళితుల ఆత్మగౌరవాన్ని సమూలంగా పెకిలించి వేసే కార్యక్రమాలకు పచ్చమూకలు శ్రీకారం చుట్టాయి. మొదటి నుంచి చంద్రబాబు దళిత వ్యతిరేకే. 2014-19 చంద్రబాబు హయాంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజధాని ప్రాంతంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానంటూ శంకుస్థాపన చేసి మోసం చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఇందుకోసం కేటాయించిన నిధులను కూడా ఇతర అవసరాలకు మళ్ళించారు. దళిత ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున దాదాపు రూ.2వేల కోట్ల విలువైన స్థలంలో సుమారు రూ.450 కోట్లు పెట్టి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ గారు నిర్మించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి తట్టుకోలేక, ఆ విగ్రహం ఏర్పాటు చేసిన స్మృతివనంలో లైటింగ్‌ను కూడా తీసేసిన ఘనుడు. ఆ స్మృతివనంలో పనిచేస్తున్న కూలీలకు తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు. ఈ రోజు ఆ కార్మికులు ఆందోళనకు దిగారు.

### కూటమి సర్కార్ దారుణాలపై దళిత సంఘాలు స్పందించాలి.

పర్చూరు నియోజకవర్గం మార్టూరు మండలం దేగరమూడి గ్రామంలో దళిత యువకులు జగనన్న కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, టీడీపీ నేతలు వారిని పోలీస్ స్టేషన్‌లో పెట్టించారు. పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, దారుణంగా హింసించారు. అంబేద్కర్ భావజాలం అంటేనే చంద్రబాబుకు ఎటువంటి గౌరవం లేదు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన అంబేద్కర్ పట్ల ఆయనకు ఉన్న వ్యతిరేకత కారణంగానే టీడీపీ వర్గాలు ఆయన విగ్రహాలకు అపచారం చేస్తున్నాయి. ఈ రాష్ట్రంలో దళితులు బతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారు. ఇదే పంథాను కొనసాగిస్తే చంద్రబాబు సర్కార్‌పై దళితులు తిరగబడతారు. దళితులు సాగు చేసుకుంటున్న భూములను టీడీపీ నేతలు లాక్కుంటున్నారు. చిత్తూరు జిల్లాలో దళితులకు చెందిన మామిడితోటలను గుంజుకుంటున్న ఉదంతాలు కనిపిస్తూనే ఉన్నాయి. బల్లికురవ మండలంలో దళితులు సాగుచేసుకుంటున్న భూములను టీడీపీ నేత బెదిరించి, లాక్కుంటే చింతల శ్రీను అనే దళిత రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చంద్రబాబు దళిత ద్రోహి అనేందుకు ఇంతకన్నా ఇంకా ఏం కావాలి? కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పిఠాపురం నియోజవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేశారు. కందుకూరు నియోజకవర్గం దప్పళంపల్లి, అన్నమయ జిల్లా రాజంపేటలో దళితులను బహిష్కరించిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదు. ఈ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాష్టీకాలపై దళితసంఘాలు స్పందించాలి.

# పెండింగ్ లో వున్న ఎస్సీ.ఎస్టీ సబ్సిడీ రుణాల మంజూరుకై సోమవారం 6,తేదిన చలో మంగళగిరి

ఎస్సీ ఎస్టీ హైర్ బస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆర్,యన్ రాజా

రాష్ట్ర నాయకులు రామూర్తి నాయక్

దేవదానం పిలుపు,,



కడప **(కదిలించే వార్త) అక్టోబర్** 03 : కడప నగరంలోని ఎస్సీ ఎస్టీ హైర్ బస్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం లో వారు మాట్లాడుతూ అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం జగనన్న బడుగు వికాసం పేరుతో ఎస్సీ ఎస్టీలను అన్ని రంగళల్లో ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపిస్తామని సంవత్సరములోపే సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని చెప్పడంతో ఎస్సీ ఎస్టీలు అది నిజమని నమ్మి ఆనాడు ఆర్టీసీ లో టెండర్ వేయడం జరిగింది టెండర్ లో హైర్ బస్సు లు రావడంతో అప్పు సప్పులు తెచ్చిపెట్టి ఆర్టీసీలో బస్సులు పెట్టిన పరిస్థితి సబ్సిడీ వస్తుందని నమ్మకంతో ఇంట్రెస్ట్ ల పేరుతో అప్పులు తీసుకుని వచ్చి నాటి నుంచి నేటి వరకు బస్సులను తిప్పుతా ఉన్న పరిస్థితి కొంతమంది కి ఆ అప్పులు కూడా పుట్టక బస్సులు తిప్పలేని పరిస్థితిలో వాటి లోన్లు కట్టలేక బ్యాంక్ వారు అ బస్సు లను సీజ్ చేసి తీసుకెళ్లిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో వుంది అని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఆనాడు 2021 కి అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి నాటికి నాలాగూ సంవత్సరాలు పూర్తయిన పరిస్థితి ఏర్పడుతావుంది రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఈదో వేస్తాం అదో వేస్తామని మంత్రులు కల్లబొల్లి మాటలు చెప్తూ ఎస్సీ ఎస్టీలను పారిశ్రామిక వంతులుగా చేస్తామని చెప్పి తీరా చూస్తే మోసం చేస్త ఉన్న పరిస్థితి ఏర్పడతా ఉంది కానీ ప్రభుత్వాలు చెప్పిన మాటలు విని మమ్మల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తారని ఆశతో పెట్టుబడి లేకపోయినా కూడా అప్పులు సప్పులు తెచ్చి అవి సరిపోక ఇంట్లో ఉన్న అరకురా బంగారాన్ని కూడా అమ్ముకొని ఇంటి స్థాలల డీపరాలను కూడా తాకట్టు పెట్టుకున్న పరిస్థితి ఉంది తెచ్చుకున్న అప్పులకు ఇటు ఇంట్రెస్ట్ లు కట్టలేక అటు బస్సు ల లోన్లు కట్టలేక వాటిని నిలుపుకొక బతుకు భారమై బస్టాండ్ పాలైన పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎస్సీ ఎస్టీలదని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మంత్రులు కాకుండా డైరెక్ట్ ముఖ్యమంత్రి గారె మా బాధలు మా కష్టాలు మా ఆవేదనను అర్థం చేసుకుని మాతో సంప్రదింపులు జరిపి వీలైనంత త్వరగా సబ్సిడీ రుణాలపై ప్రకటన చేసి మంజూరు చెయ్యాలని సోమవారం 6,వ తేదీన ఎస్సీ ఎస్టీ ఐర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ నాగ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఏపీఐఐసీ కార్యాలయం ముట్టడి కై జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ ల హైర్ బస్సు ఓనర్స్ అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బారిన పడి రైతు ఆత్మహత్య



తొండూరు (కదిలించే వార్త) అక్టోబర్ 03 : తొండూరు మండలంలోని మల్లేల గ్రామానికి చెందిన యువ రైతు దొడ్డి శ్రీనాథ్ (28) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో కుటుంబ భారాలు మోస్తూ కష్టపడి చదువు పూర్తిచేసుకున్నాడు. అయితే జీవనోపాధి కోసం వ్యవసాయం వైపు మొగ్గు చూపిన శ్రీనాథ్, సాగు చేయడానికి అప్పులు చేయాల్సి వచ్చింది. కాలానుగుణంగా పంటల ఖర్చులు పెరగడం, ఆశించిన దిగుబడి రాకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. తాను చేసిన రుణాలు ఎలా తీర్చాలో అర్థంకాక, తీవ్ర ఆవేదనకు లోనైన అతడు చివరికి విషద్రావణం సేవించి మృతి చెందాడు. ఈ దారుణ ఘటనతో మల్లేల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రీనాథ్ మరణం కుటుంబ సభ్యులను, గ్రామస్థులను కంటతడి పెట్టించింది. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, బాధిత కుటుంబాలకు చేయూతనివ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యవసాయ పరికరాలపై జీఎస్టి తగ్గింపులు

# రైతుకు చేయూత దేశ ప్రగతికి బాట

### వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి- జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) అక్టోబర్ 03 : పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి పాత బస్టాండు సర్కిల్ వరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జిఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 12% జిఎస్టి నుంచి ప్రస్తుతం 5% జిఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తగ్గిన జిఎస్టి వివరాలను రైతులకు తెలియజేసి రైతులు సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. అదే విధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారులు వై. పుష్పలీల మరియు టి. స్వరాజ్య లక్ష్మి మరియు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

# హాజరైన జడ్పిటిసి మా రెడ్డి లతారెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) అక్టోబర్ 03 : పులివెందుల పట్టణంలో ని ఆటోనగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ శరణ్య మరియు డాక్టర్ నవీన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. పులివెందుల ప్రజల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలు గల హాస్పిటల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## అందులకు దుప్పట్లు పండ్లు పంపిణీ

# చేసిన మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి



పులివెందుల అర్బన్(కదిలించే వార్త) అక్టోబర్ 03 :డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో శుక్రవారం జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వర ఆధ్వర్యంలో అందులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింహాద్రిపురం మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, వీరారెడ్డి లు హాజరై వారి చేతుల మీదుగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి పులివెందుల నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేని అన్నారు. ఆయన లేని లోటు ఇప్పుడు పూర్తిగా కనిపిస్తుంది అన్నారు. ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన వైఎస్ భారతి



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) అక్టోబర్ 03 : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మామ,ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్ భారతి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న సమాధుల తోటలో వైయస్ భారతి రెడ్డి ఈసీ సుగుణమ్మ, ఈసీ దినేష్ కుమార్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ తదితర కుటుంబ సభ్యులతో కలిసి ఈసీ గంగిరెడ్డి ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యులుగా పేరొందిన ఈసీ గంగిరెడ్డి హస్తవాసి మంచిదని పులివెందుల ప్రజల అపార నమ్మకం.అనంతరం ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా భాకరాపురంలోని దినేష్ నర్సింగ్ హోమ్ లో ప్రత్యేక ప్రార్థనలో వైయస్ భారతమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు. ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ భారతి రెడ్డి



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) అక్టోబర్ 03 :పులివెందుల పట్టణ వార్డు కౌన్సిలర్ కోడి రమణ వివాహాన్ని పురస్కరించుకుని జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతీ రెడ్డి నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. సోమవారం కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధా ల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలు జరగగా అనివార్య కారణాలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గైర్హాజరు కాగా శుక్రవారం వైఎస్ భారతి రెడ్డి, వైఎస్ దినేష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ లు కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీర్వాదాలు అందించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు

### ఏర్రబల్లి సొసైటీలో రైతుల సంక్షేమం కోసం ఎరువుల పంపిణీ ప్రారంభం



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) అక్టోబర్ 03 : రైతులు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనాల్సిన అవసరం లేదని,ఎర్రబల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా, డి ఏ పి, ఫొటస్, తదితర కాంప్లెక్స్ వంటి ఎరువులు సమృద్ధిగా అందుబాటులో తెచ్చినట్లు సొసైటీ అధ్యక్షుడు సంటిమిరెడ్డి ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా నల్లపురెడ్డి పల్లెలోని సొసైటీ కార్యాలయంలో ఎరువులు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఓబుల్ రెడ్డి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు అవసరాల నుదృష్టిలో ఉంచుకొని ఇకనుంచి సొసైటీ ద్వారా సమయానికి ఎరువులు ప్రభుత్వ మార్గదర్శకల ప్రకారం అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రైతుకు సరిపడా పరిమాణంలో ఎరువులు అందించడం జరుగుతుందని. రైతులు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సంఘం వద్దకు తీసుకువచ్చి ప్రభుత్వ మార్గదర్శకల ప్రకారం బిల్లు చెల్లించి ఎరువులు కొనుగోలు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, జయరాం రెడ్డి సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



పులివెందుల (కదిలించే వార్త) అక్టోబర్ 03 : పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్ ఆంజనేయస్వామి గుడి వద్ద వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ మనవరాలు ఓతూరు హైరా పుట్టినరోజును పురస్కరించుకుని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి లు హాజరై పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ హైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ఓతూరు హైరాకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వీరారెడ్డి, దాసరి ఈశ్వరయ్య, సోపాల వీర, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలను

# అందిపుచ్చుకొని అమలు చేయాలి


### శరణ్య ఫర్టిలిటీ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపిన భూమి రెడ్డి ఉమాదేవి




పులివెందుల (కదిలించే వార్త) అక్టోబర్ 03 : ప్రజలకు వైద్య విధానంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన సేవలను అందించి ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. డిగ్రీ కాలేజీ రహదారులు నూతనంగా నిర్మించినటువంటి శరణ్య ఫెర్టిలిటీ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి హాజరై డాక్టర్ శరణ్య మరియు నవీన్ కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గతంలో డాక్టర్ శరణ్య మరియు నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు పులివెందుల ప్రజలకు అందించినటువంటి సేవలు అత్యంత విలువైనవని ప్రశంసించారు.

# వైభవంగా ముగిసిన దసరా వేడుకలు

### ఘనంగా శమీ వృక్ష దర్శనం, గ్రామోత్సవం



పులివెందుల అర్బన్ (కదిలించే వార్త) అక్టోబర్ 03 :దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా ముగియగా విజయదశమిని పురస్కరించుకొని చివరి రోజు వాసవి మాత మరియు అంకాలమ్మ అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో భాగంగా భక్తులు శమీ వృక్షం వద్దకు ఊరేగింపుగా వచ్చి శమీ వృక్ష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి అమ్మవారు మరియు అంకాలమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం కొనసాగగా తమ ఇళ్ల వద్దకు వచ్చిన అమ్మవారులను భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పాన్పు సేవ నిర్వహించి దసరా వేడుకలను ముగించారు. ఈ సందర్భంగా విజయదశమి రోజున అంకాలమ్మ దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమాలు మరియు శుక్రవారం అమ్మవారి శాల యందు ఆయా ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలను ప్రజలందరికీ వినియోగించారు.



# అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### వైసీపీ నాయకులు జయ చంద్రారెడ్డి, ఇలియాస్ బిహెచ్




కడప (కదిలించే వార్త) అక్టోబర్ 03 : మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష వ్యక్తిగత కార్యదర్శి ఖాజా అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ నాయకులు పి. జయ చంద్ర రెడ్డి, ఇలియాస్ బిహెచ్, కార్పొరేటర్లు హెచ్చరించారు. శుక్రవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖాజాను నాటకీయంగా హైదరాబాదులో అరెస్టు చేసిన తర్వాత అతన్ని ఎక్కడ ఉంచారో తెలియకుండా వ్యవహరించిన పోలీసుల తీరు దారుణమన్నారు. తీవ్రవాదులు, నక్సలైట్లు, దోపిడీ దొంగల్లాగా ముసుగువేసి ఖాజాను మీడియా ఎదుట ప్రవేశపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. చట్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డిచెప్పినట్లు చేయడంపోలీసులకు సరికాదన్నారు. తమకు న్యాయస్థానాల పట్ల నమ్మకముందని, ఖాజా అరెస్టుపై ఇప్పటికే కోర్టు మెట్టికాయలు వేసిందన్నారు. టీడీపీలోని సీనియర్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఫార్వడ్ చేసినందుకు ఇలా దారుణంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. మీ సీనియర్ నేతలను మాట్లాడటం కంట్రోల్ చేయాలే తప్ప వైసీపీ మద్దతు దారుల పట్ల ఇలా వ్యవహరించడం తగదన్నారు. ప్రజలు అన్ని అంశాలను గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. కడప నగరాభివృద్ధిపై దృష్టి సారించకుండా కేవలం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఇలాంటి చర్యలను చూస్తూ ఊరుకోబోమని, చట్టం ముందు మిమ్మల్ని దోషులను నిలబెడతామని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రతినిధులు షఫీ, గౌస్ భాషా (చాక్లెట్), వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓతూరు రసూల్ మనవరాలి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు స్టీల్ క్యారియర్ల (గృహోపకరణాల) పంపిణీ

### సేవాతత్వరుడు నూర్ భాషా అధ్యక్షుడు రసూల్ విలక్షణ నాయకుడు






పులివెందుల (కదిలించే వార్త) అక్టోబర్ 03 : క్రమశిక్షణగల కార్యకర్తగా, నిరంతర శ్రామికుడిగా, ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ, విలువలతో కూడిన వ్యక్తిగా, ముఖ్యంగా వైఎస్ కుటుంబ విధేయుడిగా, సేవాతత్పరుడిగా, అందరి మన్ననలు చూరగొన్న ఓతూరు రసూల్ విలక్షణమైన ప్రజానేత అని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. నూర్ భాషా కార్పొరేషన్ మాజీ రాష్ట్ర చైర్మన్ ఓతురు రసూల్ మనవరాలు ఓతూరు ఐరా మూడవ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో రసూల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్నప్ప తదితరులు ఐరా జన్మదిన కేక్ కట్ చేసి దివ్యంగులకు అందించారు. అనంతరం రసూల్ ఆర్థిక సహాయంతో 20 మంది దివ్యాంగులకు గృహపకరణాలైన స్టీల్ క్యారియర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రసూల్ ను వికలాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, నాయకులు దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వైయస్సార్ సిపి నాయకులు దేరంగుల చంద్రమౌళి, ఎర్రగుడిపల్లి కృష్ణమూర్తి, సంపత్, రామాంజనేయరెడ్డి, అంజనప్ప, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు విజయలక్ష్మి దేవి

# అలంకారంలో దర్శనమిచ్చి భక్తులు

### భక్తిశ్రద్ధలతో అమ్మవారి గ్రామస్థలం



కమలాపురం (కదిలించే వార్త) అక్టోబర్ 03 : పట్టణంలో వెలసిన అమ్మవారిశాలలో గత నెల 22వ తేదీ నుంచి జరుగుతున్న శ్రీ మత్కన్యకాపరమేశ్వరీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఇందులో భాగంగా 11వ రోజు గురువారం అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను కనువిందు చేశారు. అంబటి నారాయణ కుటుంబ సభ్యులు అమ్మవారి అలంకారానికి దాతలుగా వ్యవహరించారు. కాగా కీ.శే. భోజనపాటి వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టుచీరె సమర్పించారు. శుక్రవారం అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పాన్పుసేవ నిర్వహించారు. కాంభోజి సురేష్ బాబు కుటుంబ సభ్యులు, అలంకారానికి, భోజనపాటి సునీల్ కుమార్ అమ్మవారికి పట్టుచీరెకు దాతలుగా వ్యవహరించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు. మహిళలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గురువారం రాత్రి నుంచి -శుక్రవారం తెల్లవారు జామున వరకు అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ఎఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో బాణా సంచా కాల్చుతూ వివిధ బృందాలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి అదేవిధంగా దశరా మహోత్సవాల్లో భాగంగా కమలాపురం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి రైల్వే గేటు వరకు ఊరేగింపు నిర్వహించారు. బాణా సంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల నడుమ యువత పెద్ద ఎత్తున వివిధ రకాల నృత్యాలు చేశారు. ఒకరిపై మరొకరు రంగునీళ్లు శుభాకాంక్షలు తెలుపుకున్నారుచల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## గుడుంబా పట్టుకున్న ఆత్మకూర్ పోలీసులు




ఆత్మకూర్/(కదిలించే వార్త) అక్టోబర్ 03 : ఆత్మకూరు పోలీసుల పహారా సమయంలో శివారులో గల రాజరాజేశ్వర హోటల్ దగ్గర గుడుంబా తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారధ (55), హలావత్ తిరుపతి (16) బైక్‌పై గుడుంబా సంచులు తీసుకువెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పంచుల సమక్షంలో పరిశీలించగా 42 లీటర్ల గుడుంబా బయటపడింది. గుడుంబా, వాహనాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## 16వ డివిజన్ కొన్నేపల్లి హరిజనవాడ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి

### టీడీపీ సినియర్ నాయుకులు రామచంద్రారెడ్డి



కడప (కదిలించే వార్త) అక్టోబర్ 03 : కడప కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లోని కొన్నేపల్లి హరిజనవాడలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి కి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు జరిగాయని తెలుపుతూ, నవ్యాంధ్ర అభివృద్ధి ఒక చంద్రబాబు తోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ జేఈఓ వెంకయ్యచౌదరికి

# ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

### 4రోజుల క్రితం వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య మృతి

### బెల్లంకొండ వారిపాలెంలో చలమయ్యకు ఘనంగా నివాళులు



అనంతపురం,(కదిలించే వార్త) అక్టోబర్ 03 : టీటీడీ జేఈఓ వెంకయ్యచౌదరిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. వెంకయ్య చౌదరి తండ్రి చిరుమామిళ్ల చలమయ్య చౌదరి సెప్టెంబర్ 29న అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి పల్నాడు జిల్లా, మాచర్ల మండలం బెల్లంకొండవారి పాలెం గ్రామానికి వెళ్లారు. అక్కడ చలమయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చలమయ్య మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవితాంతం విలువలతో, నమ్మిన దానికి కట్టుబడి ఉండి చలమయ్య అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



# జీఎస్టీ వల్ల మారిన ధరల విషయంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన



పుట్టపర్తి, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశాలను అనుసరించి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంశంపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఈ మేరకు శుక్రవారం జిల్లాలో సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామీణ ప్రాంతాలలో ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త జీఎస్టీ ద్వారా నిత్యవసరాలు, మందులు, ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, వాహనాలు ఇలా అందరికీ అవసరమైన వాటిపై ఎన్డీఏ ప్రభుత్వం ధరలు తగ్గించిందని వివరించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పాంప్లెట్లు పంచి అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు యంత్రాలపై జిఎస్టిని 18- 12 శాతం నుండి ఐదు శాతం కు తగ్గింపు జరగడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వివరించారు. అలాగే వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్లు, టైర్లు, పంపులు హార్వెస్టర్ లపై, బయో పురుగుల మందులపై పన్నులు కూడా ఐదు శాతం కు తగ్గించడం జరిగిందన్నారు. ఆక్వాకల్చర్ పాడి పరిశ్రమ రంగాల వారికి కూడా తగ్గింపు వల్ల ఎంతో ఉపయుక్తమై ఆదాయం పెరుగుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్లు మహిళా సాధికారతకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు వ్యవసాయం, విద్యా, వ్యాపార రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలలో.. మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీ ఆదిశంకరులు' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంత





అనంతపురం, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** భారతీయాత్మకు తేజోవంతమైన కాంతులు అందించిన జ్ఞానభాస్కరుడు శ్రీ ఆదిశంకరులు జీవిత చరిత్రపై 'శ్రీ ఆదిశంకరులు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ పి.రమేష్ నారాయణను కొనియాడారు. మహనీయుల చరిత్రను ఆధునిక సమాజానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ రమేష్ నారాయణ అనేక సాహిత్య రచనలు, జీవిత చరిత్రలు, ఆంగ్ల రచనలతో పాటు అనేక ఆంగ్లానువాదాలు చేశారని పేర్కొన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్‌లోనూ మరిన్ని రచనలు చేసి ఆధ్యాత్మిక సాహితీసృజనను నేటి తరానికి అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా "మహనీయ దైవప్రవక్త మహమ్మద్ (స)" పేరుతో ఇటీవల తాను రచించిన పుస్తకాన్ని కూడా అనంత వెంకటరామిరెడ్డికి రచయిత డాక్టర్ పి.రమేష్ నారాయణ అందించారు.

# పుట్టపర్తి నియోజకవర్గం స్థానిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ముఖ్య సమాచారం పుట్టపర్తిలో ఆటో ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి గారు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు పర్యటన సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం.

అక్టోబర్ 4న పుట్టపర్తిలో ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా కూటమి ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ.

ముఖ్య అతిథిగా హాజరుకానున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు



పుట్టపర్తి: **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పుట్టపర్తిలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి పుట్టపర్తి ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో పుట్టపర్తి లో భారీ ఆటో డ్రైవర్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పీ ఆర్వో ఎద్దుల సంతోష్ రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో



ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ఉదయం 10 గంటలకు సత్యమ్మ దేవాలయం నుంచి ఈ ఆటో ర్యాలీ ప్రారంభమై కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ చిత్రావతి రోడ్ ,డి.ఎస్.పి ఆఫీస్ ,గణేష్ సర్కిల్ వరకు భారీ ఆటో ర్యాలీ చేపడతారు. ఉదయం 11 గంటలకు సాయి ఆరామం లో ఆటో డ్రైవర్లతో ఏర్పాటుచేసిన సమావేశానికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు, జిల్లా అధికారులు హాజరవుతారు. ఈ ఆటో భారీ ర్యాలీ కార్యక్రమానికి స్థానిక కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల అనుబంధ సంఘాల సభ్యులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

# "స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025"కు అనంతపురం జిల్లా ఎంపిక

ఈనెల 6వతేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి "స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు -2025" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు స్వచ్ఛ జిల్లా అవార్డు ప్రధానం

ఈ అవార్డు జిల్లాలోని ప్రతి ఒక్కరి సమిష్టి కృషి ఫలితం : జిల్లా కలెక్టర్..



అనంతపురం, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో "స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025"కు అనంతపురం జిల్లా ఎంపికయ్యింది. ఈనెల 6వతేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి "స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు -2025" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అనంతపురం జిల్లా తరపున స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025ను స్వీకరించనున్నారు. – ఈ మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.అనిల్ కుమార్ రెడ్డి, ఐ.ఏ.ఎస్ నుంచి రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా "స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025"కు ఎంపికయ్యిందని, ఇందుకు సంబంధించి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వచ్ఛ జిల్లా అవార్డు - 2025ను అందుకోవాలని లేఖ పంపించారు. ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని ప్రోత్సహించడంలో జిల్లాలు, సంస్థలు మరియు వాటాదారుల ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను గుర్తించడానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు -2025 అవార్డులు ఏర్పాటు చేయబడ్డాయి. వివిధ స్వచ్ఛత పరమితులలో పనితీరు మరియు ఇటీవలి స్వచ్ఛతా హీ సేవా ప్రచారం మరియు నెలవారీ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ఆధారంగా అనంతపురం జిల్లా "స్వచ్ఛ జిల్లా అవార్డు 2025" కు ఎంపిక కావడం చాలా గర్వకారణమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ఈనెల 6వతేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి "స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు -2025" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి అవార్డును అందుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా స్వచ్ఛత హీ సేవ, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డు జిల్లాలోని ప్రతి ఒక్కరి సమిష్టి కృషి ఫలితం అని పేర్కొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో చేయాలి.

వేడుకలకు పలు ప్రముఖులు విఐపి లు వివిఐపీలు దేశ విదేశీ భక్తులు రానున్న తరుణంలో ముమ్మరంగా ఏర్పాట్లను చేయాలి.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగరాదు.

అన్ని ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు చేయాలి.

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు సంయుక్తంగా పేర్కొన్నారు.





పుట్టపర్తి- **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ముందస్తు ప్రణాళికతో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు సంయుక్తంగా ఆదేశించారు. శుక్రవారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని పుట్టపర్తి పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కలసి ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు తొలుత శ్రీసత్యసాయి మందిరంలో వెస్ట్ గేట్ వద్ద ప్రముఖులు, విదేశీ భక్తులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా వేయువేరుగా దారులు చేయాలని పలు సూచనలు జారీ చేశారు. అన్ని భద్రతా ఏర్పాట్లను చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వడ్డీ వంక వద్ద, ఏపీ ఐ ఐ సి ఇండస్ట్రియల్ పార్క్ వద్ద హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎత్తు పల్లాలు ఉన్నవాని చదును చేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీసత్యసాయి ఎయిర్ పోర్ట్ ను సందర్శించి ప్రముఖులు, వివి ఐ పిలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం శ్రీసత్యసాయి మందిరంలోని శ్రీనివా గెస్ట్ హౌస్, ప్రైమరీ స్కూల్, హిల్ వివ్యూ స్టేడియం తదితర ప్రాంతాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఎస్పీ విజయ్ కుమార్, డిఆర్డీఏ పిడి నరసయ్య, శ్రీసత్యసాయి ట్రస్ట్ సభ్యులు చలం, టిడిపి నేత ఆదినారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత 15నెలలుగా గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని చూస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నగరంలో ఘనంగా గాంధీజీ 156వ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ పార్థసారథి, వెంకటశివుడు యాదవ్

గత ఐదేళ్లలో అరాచక, దౌర్జన్య పాలన సాగింది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీజీ.. ఎంపీ పార్థసారథి

గాంధీజీ స్ఫూర్తితో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాలన.. వెంకటశివుడు యాదవ్





అనంతపురం, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** గత 15 నెలలుగా గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని మనం చూస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో మహాత్మా గాంధీజీ 156వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ టౌన్ లోని గాంధీజీ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో హిందూపురం ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అధికారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చని గాంధీజీ నిరూపించారన్నారు. ఏకంగా బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి స్వాతంత్రాన్ని తీసుకొచ్చారన్నారు. గాంధీజీ జయంతి అంటే దేశానికి ఒక పండుగ అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో అరాచక, దౌర్జన్య పాలన సాగిందన్నారు. ఇప్పుడు 15 నెలలుగా శాంతియుత స్వేచ్ఛాయుత పాలన అంటే ఏంటో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. 2047కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన గాంధీ జయంతి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. ప్రపంచంలోనే మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా విరాజిల్లుతోందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఎన్డీఏ పాలన సాగుతోందని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో ప్రధానమంత్రి, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో దేశం, రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమీషనర్ పావని, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ కుమార్, కార్పొరేటర్ జనబలం బాబా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల భాష, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి యాదవ్, రూపనగుడి రవి రాయల్, కృష్ణం రఘు, సుంకన్న, బండి కాశీ విశ్వనాథ్, బోయ నాగరాజు, కురుబ నారాయణస్వామి, ఇస్మాయిల్, శివ, కదిరప్ప, శ్రీనివాస్ గౌడ్, నాగలింగం టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 301 చెరువులకు నీరందించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** జిల్లాలో 301 చెరువులకు నీరందించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 301 చెరువులను నీటితో నింపాలని, ఆయా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ (రిపేర్, రెన్నోవేషన్ అండ్ రెస్ట్రోరేషన్) కింద పూర్తిస్థాయిలో ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని, దీని కింద జిల్లాలో 301 చెరువులు ఉండగా, 114 చెరువులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 28 పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ విషయమై హెచ్ఎన్ఎస్-ఎస్, హెచ్.ఎల్.సి అధికారులతో మైనర్ ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఏమైనా భూసేకరణలు అవసరం ఉందా అనేది పరిశీలించాలని, ప్రాధాన్యతగా భూసేకరణలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ కింద ఉన్న చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ పరిధిలో కాలువల వివరాలు, ఆయకట్టు, చెరువుల వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలకు ఎంత నీరు కేటాయించారు, ఎంత నీరు డ్రా చేశారు, జిల్లా సరిహద్దులో ఎంత నీరు ప్రవహిస్తోంది, ఎన్ని టీఎంసీల నీరు వచ్చింది, తదితర వివరాలను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. – ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, హెచ్.ఎల్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, పీఏబీఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఈ రాము, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమృత్ పనులు వేగవంతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** నగర పాలక సంస్థ, మున్సిపాలిటీలలో అమృత్ పథకం పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అమృత్ పథకం పనులు, టిడ్కో ఇళ్ల నిర్మాణం, తదితర అంశాలపై పబ్లిక్ హెల్త్, నగర పాలక సంస్థ, టిడ్కో అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 1.0 కింద 15.35 కోట్ల రూపాయలతో చేపట్టిన అనంతపురం వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ పనులు పూర్తికాగా, వచ్చే 30 రోజులు సరైన విధంగా ట్రయల్ రన్ పూర్తిచేయాలని పబ్లిక్ హెల్త్ ఈఈని ఆదేశించారు. ఈ స్కీం కింద అన్ని సరిగ్గా పని చేస్తున్నాయా అనేది నాణ్యతగా పరిశీలన చేయాలని, ట్రయల్ రన్ పూర్తి చేసి నగరపాలక సంస్థకు అప్పగించాలని, నవంబర్ మొదటి, రెండవ వారాలలో ఈ పథకం ప్రారంభించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ 1.0 కింద 10.98 కోట్ల రూపాయలతో చేపట్టిన గుంతకల్లు వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీం పనులు 98 శాతం పూర్తికాగా, మిగిలిన పనిని త్వరగా పూర్తిచేసి అక్టోబర్ నెలాఖరు నాటికి ట్రయల్ రన్ మొదలు పెట్టాలన్నారు. తాడిపత్రి వాటర్ సప్లై ఇంప్రూవ్మెంట్ స్కీమ్ కి సంబంధించి పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు వారంలోపు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలన చేసి ఫిల్ట్రేషన్ ప్లాంట్, ఇతర పనులు చేపట్టడం, ఆర్డబ్ల్యుఎస్ స్కీమ్ తో ఇంటర్ కనెక్షన్ ఇచ్చే అవకాశాలను పరిశీలన చేయాలన్నారు. అనంతపురం సీవేజ్ అండ్ సెప్టేజ్ మేనేజ్మెంట్ యూనిట్, గుంతకల్లు సీవేజ్ అండ్ సెప్టేజ్ మేనేజ్మెంట్ పనులను, ఆయా మున్సిపాలిటీలలో చేపట్టిన ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీటిడ్కో) కింద 12,096 ఇళ్లను గ్రౌండ్ చేయగా, అందులో 9,744 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయగా, వాటిలో పూర్తిస్థాయిలో ఇళ్లలో సదుపాయాల కల్పన పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఇందులో మార్పులు, చేర్పులు చేయాలో చేయాలని, వచ్చే ఆరు నెలలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. టిట్కో ఇళ్ల వద్ద సెక్యూరిటీ, ట్రాన్స్పోర్ట్, సర్వీసెస్ ఏర్పాటు, లబ్ధిదారులను షిఫ్ట్ చేసేందుకు వసతులను కల్పించడం కోసం కార్యచరణ తయారు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై షెడ్యూల్ తయారుచేసి విస్తృతంగా అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పబ్లిక్ హెల్త్ డిఈలు, మున్సిపల్ కమిషనర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల నిరసన :




అనంతపురం, వైద్యం, **(కదిలించే వార్త) అక్టోబర్ 03 :** ఆరోగ్యాంధ్ర నిర్మాణమే ధ్యేయంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు నిరసన తెలియజేశారు. ఇందులో భాగంగా 1 ) గ్రామీణ ప్రాంత వైద్యులు తమ సర్వీస్ లో 3 సంవత్సరాలు పూర్తి అయినా తరువాత %ూ+% వైద్య విద్య ను అభ్యశించాడానికి గతంలో 30% రిజర్వేషన్ కల్పించేవారు అది ఈ సంవత్సరం కేవలం 15% కుదించి 7 బ్రాంచెస్ లో మాత్రమే %ూ+% చేయడానికి వీలు కల్పించారు దీనికి %+ూ అశీ% 99 ని జోడించారు ఈ %+ూ% ను రద్దు చేస్తూ కనీసం 20% %అఅ% సర్వీస్ %జూస్త్ర% కోట కల్పించి అన్ని బ్రాంచెస్ లో %జూస్త్ర% ఉన్నత విద్య అభ్యశించాడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం 2) అలాగే దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ న్యాయమైన టైం బౌండ్ ప్రమోషన్లను వెంటనే అమలుపరచాలని, ఇప్పటికే చాలామంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ 25 ఏళ్ళు పైబడి ఇదే క్యాడర్లో పనిచేసి రిటైర్డ్ అయ్యారని, సాధారణంగా ఆరు సంవత్సరాలకు సీనియర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, 12 సంవత్సరములకు డిప్యూటీ సివిల్ సర్జన్, 18 సంవత్సరములకు సివిల్ సర్జన్ అలాగే 24 సంవత్సరములు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ లలో పదోన్నతి కల్పించాల్సి ఉన్నది. సెకండరీ హెల్త్ సర్వీసెస్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్లో ఈ క్యాడర్ కి సమానంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్ లుగా పదోన్నతులు 2015-16 సంవత్సరం నుండి కల్పిస్తున్నారు. గత నెలలో సెకండరీ హెల్త్ సర్వీసులో కేవలం రెండు సంవత్సరాలు పూర్తయిన సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పదోన్నతి కల్పిస్తూ డిప్యూటీ సివిల్ సర్జన్ హోదా ఇచ్చారు. వీరికి కనీసం ప్రొబేషన్ పీరియడ్ కూడా డిక్లేర్ కాలేదు. కానీ మా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైమరీ హెల్త్ డాక్టర్స్ కు గత 25 సంవత్సరాలుగా ఎంట్రీ క్యాడర్ లో అనగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే పని చేయించుకుంటున్నారు. ఎటువంటి ప్రమోషన్ లేదు ఆర్థిక ప్రయోజనం లేదు.ఇది మాకు తీవ్ర అశాంతికి, మనోవేదనకు ,స్వీయ గౌరవానికి భంగం కలిగిస్తున్నది. ఈ ప్రతిపాదన విభాగం, తేదీ 23.4.2008 మరియు విభాగం, తేదీ 2.5.2008 ప్రకారం ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సిఫార్సులపై ఆధారపడి ఉంది. కమిటీ పేర్కొన్నది ఏమిటంటే, డిప్యూటీ సివిల్ సర్జన్లు మరియు సివిల్ సర్జన్ల ఖాళీలు పరిమితంగా ఉండటంతో, కొంతమంది వైద్యులు సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే రిటైర్ అవుతున్న పరిస్థితులు వస్తున్నాయి. అందువల్ల కమిటీ బోధన చేయని వైద్యులకు రెండు టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని సిఫార్సు చేసింది. మొదటగా 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత డిప్యూటీ సివిల్ సర్జన్‌గా, ఆ తర్వాత మరో 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత సివిల్ సర్జన్‌గా పదోన్నతి ఇవ్వాలని సూచించింది. ఇది ఖాళీల లభ్యతకు సంబంధం లేకుండా ఉండాలి, వారికి (తమ స్థానంలోనే పదోన్నతి) ఇవ్వాలి అని పేర్కొంది. అలాగే, పదోన్నతి ఇచ్చిన తరువాత కూడా అధికారులు ఇప్పటివరకు చేస్తున్న విధులనే కొనసాగిస్తారు, అప్పగించిన పనిలో ఎలాంటి మార్పు ఉండదని కూడా స్పష్టం చేసింది. 3)అలాగే 2020లో వైద్య వృత్తి లోకి వచ్చిన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ కి నోషనల్ ఇంక్రిమెంట్ కల్పించాలని మరియు 4)ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కి అలవెన్స్ ఇవ్వాలని ఈ కూటమి ప్రభుత్వానికి సవినయంగా తెలియజేసుకుంటున్నాము . ఈరోజు కార్యక్రమంలో భాగంగా అనంతపూర్ డిస్ట్రిక్ట్ %ూంజ% వైద్యులు అసోసియేషన్ ని ఎన్నికోవడం జరిగింది, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా గా లోకేష్, ఎన్నుకోబడ్డారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పీహెచ్సీ డాక్టర్ల అసోసియేషన్ వైద్యులు లోకేష్, శివ సాయి, మనోజ్, సురేందర్ రెడ్డి ,గణేష్, దిలీప్, పద్మ ,సుమన్ కుమార్, సుధాకర్ ,ప్రవీణ్ కుమార్ శివ శంకర నాయక్,జయ కుమార్ నాయక్, కేశవా నంద, మాధవ్, దేవేంద్ర నాయక్ ,నంద కిరన్, మరియు లేడీ డాక్టర్లు స్వాతి, ఆసియా,తరున సాయి, ప్రీతి,తేజస్విని, ఉన్నతి,శావని,ఎమీమ భూషణ్, సుస్మిత,లక్ష్మీ చందన, హనీషా తెహరినిషా పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి సీనియర్ వైద్యులు డాక్టర్ జి నారాయణస్వామి, శ్రీనివాస బాబు,విష్ణుమూర్తి తమ మద్దతును తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి గ్రామీణ ప్రజలకు సత్వర వైద్యం అందించే అవకాశం ఇస్తారని పూర్తి నమ్మకంతో విశ్వసిస్తున్నాము అన్నారు.

## ఆకాశం నుంచి దాడి జరుగుతోందా అన్నట్లు దూసుకొచ్చిన ఆ రాకెట్ శకలాలు

- గ్రీనిచ్ కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.30కు ఉత్తర ఐరోపా అంతటా ఆకాశంలో మండతూ గాలిలో దూసుకెళ్తున్న ఒక ప్రకాశవంతమైన వస్తువు కనిపించింది.
- "వెంటనే నాకు సైంటిఫిక్ మూవీ గుర్తుకు వచ్చింది. ఒక దళంగా ఏర్పడి, ఏదైనా దాడి చేయబోతున్నారేమో అనిపించింది." అని మాల్మోలో పనిచేసే సిమోన్ ఎరిక్సన్ అనే వ్యక్తి స్వీడిష్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్‌తో చెప్పారు.
- అయితే, ఈ పైరోటెక్నిక్స్ (ప్రకాశవంతమైన మెరుపులు వెనకున్న) వాస్తవం ఏంటంటే.. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించడం వల్ల ఇది జరిగింది. డెన్మార్క్, స్వీడన్, ఇంగ్లాండ్‌లలో ఇవి కనిపించినట్లు కొన్ని రిపోర్టులు పేర్కొన్నాయి.
- ఈ మేరకు స్పేస్ ఎక్స్ కూడా ఒక వివరణ ఇచ్చినట్లు ది రిజిస్టర్ మేగజైన్ వెల్లడించింది. " గత వారం పోలండ్‌లో కూలిపోయిన శకలాలు ఫాల్కన్ 9 రెండో దశ రాకెట్ ప్రయోగానికి సంబంధించినవి. వాటిలో ఉండే ఆక్సీజన్ లీక్ కావడం వల్ల డీ ఆర్బిట్ బర్న్ జరగలేదు." అని స్పెస్ ఎక్స్ పేర్కొన్నట్లు ది రిజిస్టర్ వెల్లడించింది.పోలాండ్‌లో క్రాష్ అయిన ఈ రాకెట్ శకలాలు, యుక్రెయిన్‌లో కూడా పడి ఉండొచ్చని నిపుణులు అంటున్నారు.



గ్రీనిచ్ కాలమానం ప్రకారం 9.00 గంటలకు పోలాండ్‌లోని కొమోర్నికిలో తన గోదాము వెనుకాల పడి ఉన్న 1.5 మీటర్లు, 1 మీటరు పరిమాణంలోని ఒక కాలిపోయిన ట్యాంక్‌ను చూసి ఆడమ్ బోరుక్కి ఆశ్చర్యపోయారు."మేం పనికి వచ్చినప్పుడు, స్టోరేజ్ యార్డు విరిగిపడ్డ కరెంటు స్తంభాలతో అంతా చెల్లాచెదురుగా పడి ఉండటం చూశాం." అని బోరుక్కి బీబీసీతో చెప్పారు.గోదాములోని కొన్ని ఎలక్ట్రిక్ వస్తువులు, కాంక్రీటు బ్లాకులు దెబ్బతిన్నాయని తెలిపారు."నాకు ఆశ్చర్యమేసింది. కాస్త భయంగా కూడా అనిపించింది. ఎవరికి దీనివల్ల హాని జరగకపోవడం సంతోషం." అని తెలిపారు.పోలిష్ స్పేస్ ఏజెన్సీ పోల్సాతో కలిసి పనిచేస్తున్న పోలీసులను బోరుక్కి సంప్రదించారు. ఆ గుర్తు తెలియని వస్తువు ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ తయారు చేసిన ఫాల్కన్ 9 రాకెట్‌కు చెందినవని నిర్ధరించారు."ఈ ప్రాంతంలో ఈ వస్తువు ఎలా పడిందో మేం ఇన్వెస్టిగేట్ చేస్తున్నాం. అయితే, ఎవరికి దీనివల్ల హాని జరగకపోవడం ఊరట." అని స్థానిక పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు.ఇలాంటి శకలాలనే పోలిష్ గ్రామం విరికి సమీపంలోని అడవిలో కూడా గుర్తించినట్లు పోలీష్ పోలీసులు చెప్పారు.

అనియంత్రిత పద్ధతిలో రెండో దశలో ఫాల్కన్ 9 రాకెట్‌కు చెందిన శకలాలు పోలాండ్ వ్యాప్తంగా 2025 ఫిబ్రవరి 19న 4.46 నుంచి 4.48 మధ్యలో జరిగినట్లు పోల్సా ధ్రువీకరించింది.స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌ను ఎర్త్ థర్మోస్ఫియర్లోకి, కొన్నిసార్లు ఆపైకి ప్రజలను, పేలోడ్స్‌ను తరలించేందుకు



వాడుతున్నారు. తిరిగి వాడుకునేలా ఈ రాకెట్‌ను డిజైన్ చేశారు.ఫిబ్రవరి 1న కాలిఫోర్నియా వాండెన్‌బర్గ్ ఎయిర్ ఫోర్స్ బేస్ నుంచి స్పేస్‌ఎక్స్ లాంచ్ చేసిన రాకెట్‌కు చెందిన శకలాలే ఇవి." నియంత్రిత విధానంలో ఇది భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించి, పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోతుందని అనుకున్నాం." అని హార్వర్డ్ యూనివర్సిటీ ఆస్ట్రోఫిజిస్ట్ డాక్టర్ జోనాథన్ మెక్‌డోవెల్ బీబీసీతో చెప్పారు."కానీ, ఇంజిన్ ఫెయిల్ అయింది. గత కొన్ని వారాలుగా ఇది భూమి చుట్టూ తిరుగుతున్నట్లు మేం చూస్తున్నాం. అనియంత్రిత పద్ధతిలో ఇది భూవాతావరణంలోకి వస్తుందని మేం అంచనావేశాం. అదే ప్రజలకు ఆకాశంలో మండుతూ కనిపించింది." అని అన్నారు."ఈ శకలాలు గంటకు సుమారు 27 వేల కిలోమీటర్ల వేగంతో ఇంగ్లండ్ మీదుగా వ్యాపించాయి. ఆ తర్వాత కొన్ని భాగాలు స్కాండినేవియాలో, కొన్ని భాగాలు ఈస్టర్న్ యూరప్‌లో గంటకు కొన్ని వందల కిలోమీటర్ల



వేగంతో పడిపోయాయి." అని వివరించారు.

నెలలో ఎన్నోసార్లు రాకెట్లు, ఉపగ్రహాలకు చెందిన అంతరిక్ష శకలాలు భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించాయి. భూవాతావరణంలోకి రాగానే, ఈ అంతరిక్ష శకలాలకు చెందిన ముక్కలు పూర్తిగా కాలిపోతాయి. పెద్ద ముక్కలు మాత్రమే భూమిపై పడతాయి.అనియంత్రిత పద్ధతిలో ఒక పెద్ద రాకెట్ తిరిగి భూమిపైకి రావడం చాలా అరుదని మెక్‌డోవెల్ చెప్పారు. దీనివల్ల ప్రమాదం చేకూరే అవకాశం ఉంటుందన్నారు."అయితే, ఇప్పటి వరకు అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. కానీ, భూ కక్ష్యలో ఎన్ని ఎక్కువ ఉంచితే, అంత ఎక్కువగా మన అదృష్టం తొలగిపోతుంది." అని చెప్పారు."స్పేస్‌ఎక్స్ ఫాల్కన్‌తో కలుపుకుని ఇది నాలుగవ ప్రమాదం. ఇది ఆందోళనకర విషయం. ఇంజిన్ ఫెయిల్యూర్ లాంటి లోపాలు చూస్తుంటే ఇవి సాధారణంగా మారుతున్నట్లు అనిపిస్తుంది." అని అన్నారు.ఇప్పటి వరకు శకలాలకు చెందిన పెద్ద పెద్ద ముక్కలు పోలాండ్‌లో పడినట్లు తేలింది. పశ్చిమ యుక్రెయిన్‌లో కూడా ఇవి క్రాష్ అయినట్లు డాక్టర్ మెక్‌డోవెల్ భావిస్తున్నారు. ఎందుకంటే, అక్కడ కూడా ఆకాశంలో తోకచుక్కల లాంటి వెలుతురులు స్పష్టంగా కనిపించాయి.మన నాగరికత ఎలా మారుతుందనే దానికి ఇదొక అపశకునం అని మెక్‌డోవెల్ అన్నారు. దీనిపై స్పందన కోసం బీబీసీ స్పేస్‌ఎక్స్ సంస్థను సంప్రదించింది.

# రేషన్ మాఫియా బరితెగింపు...

### గార్లదిన్నె కేంద్రంగా నాలుగు రాష్ట్రాలకు తరలుతున్న బియ్యం... విజిలెన్స్ అధికారులైన డోంట్ కేర్... ఓ మంత్రి పేరు చెప్పుకొని బెదిరింపులు... అండగా ఓ డిఎస్పి.. పెద్ద పెద్ద విలేకరులు..?






పొరపాటే అవుతుంది. అయితే ఓ సందర్భంలో విజిలెన్స్ శాఖకు చెందిన ఎస్పై స్థాయి అధికారి ని సైతం లెక్కచేయకుండా బెదిరించిన వైనం ఆశ్చర్యానికి గురిచేసిన ఇది అక్షర సత్యం.






రేషన్ బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటుతుంటే, ఆటోలు బొలెరో వాహనాల్లో రాష్ట్రీయ రహదారుల్లో పట్టపగలే జిల్లా సరిహద్దులు దాటుతున్నాయి. ఉమ్మడి అనంతపురం

### టచ్ చేసి చూడు..

**రేషన్ మాఫియా డాన్ వ్యవహార శైలి బెదిరింపు పర్వం.. నాలుగు రాష్ట్రాలకు తరలిస్తున్న రేషన్ బియ్యం వ్యవహారాన్ని ఆధారాలతో కదిలించే వార్త మరో కథనంలో ఆధారాలతో పాటు ముందుకు తీసుకురాబోతోంది.**

మరి ఎందుకు ఈ రేషన్



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 03 : ప్రభుత్వం పేదలకు అందజేసే చౌక ధాన్యం బియ్యం పక్కదారి పట్టకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. రేషన్ మాఫియా మాత్రం ప్రభుత్వ చర్యలను ధిక్కరిస్తూ బరితెగిస్తోంది. జాతీయ రహదారి 44 పై ప్రతిరోజు లారీలు, ఐచర్లలో పోలేరోలో

జిల్లాకు దాదాపు 200 కిలోమీటర్ల పైబడి కర్ణాటక సరిహద్దు ఉండడంతో ఇతర జిల్లాల నుంచి కూడా అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల మీదుగా రేషన్ బియ్యం తరలి వెళ్తోంది. వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి గార్లదిన్నె కేంద్రంగా డంప్ చేసి అక్కడి నుంచి టార్గెట్ పాయింట్లకు తరలిస్తున్నారు. ఈ విషయం పోలీసులకు విజిలెన్స్ అధికారులకు తెలియదా అంటే

మాఫియా డాన్ కు అంత బరితెగింపు అని ఆరాతీస్తే.. ఆ రేషన్ మాఫియా తన వెనుక ఓ మంత్రి ఉన్నాడంటూ చూపుకుంటున్నట్లు తెలిసింది. అంతేకాదు ఓ డి ఎస్ పి తోపాటు పెద్ద పెద్ద విలేకరులు ఈ దందా లో తనకు అండగా ఉన్నారని ప్రచారం చేసుకుంటున్నాడు.

# ఆన్‌లైన్ మోసాలు.. గూగుల్ చిట్కాలు!!

సాంకేతికతతోపాటు సైబర్ మోసాలూ పెరుగుతున్నాయి. రోజుకో రూపుతో పుట్టుకొస్తూ.. అమాయకులను దోచుకుంటున్నాయి. ఇప్పటికే చాలామంది జాగ్రత్తగా ఉంటున్నా.. మోసగాళ్లు కూడా కొత్తకొత్త పద్ధతుల్లో వల వేస్తున్నారు. ఫేక్ లింకులు, వెబ్‌సైట్లు, అకౌంట్ హ్యాకింగ్ టెక్నిక్స్ ద్వారా బురిడీ కొట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు గూగుల్ కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలు విడుదల చేసింది. అవేంటో చూద్దాం!

పండుగలుసెలవులప్పుడు డిస్కౌంట్ల పేరుతో సైబర్ నేరగాళ్లు సైలెంట్‌గా మోసాలు చేస్తున్నారు. ఇంకొందరు మాయగాళ్లు డొనేషన్ పేరుతోనూ డబ్బులు గుంజుతున్నారు. అందుకే, ఆన్‌లైన్ షాపింగ్, డొనేషన్లు లాంటివి చేస్తున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడూ అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఆశ్రయించాలి. సదరు వెబ్‌సైట్, సంస్థల వివరాలను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవడం మంచిది.

**కింది సూచనలను విధిగా ఫాలో అయితే ఆన్‌లైన్ మోసాలబారిన పడకుండా ఉంటారు.**

షాపింగ్ చేయాలని అనుకుంటే.. అధికారిక వెబ్‌సైట్‌ల నుంచే చేయాలి.
చెల్లింపులు చేసేముందు ఆ ప్లాట్‌ఫామ్ నమ్మదగినదేనా? అని చెక్ చేసుకోవాలి.
విరాళం ఇచ్చే ముందు ఆ సంస్థ నిజమేనా? అధికారిక వెబ్‌సైట్ ఉందా? అని పరిశీలించాలి.
లింక్‌పై క్లిక్ చేసేముందు.. యూఆర్ఎల్‌ను ఒకసారి వెరిఫై చేసుకోవాలి.

**ఇన్వెస్ట్‌మెంట్ అంటూ.. ఈజీగా!**

ఇటీవల సోషల్ మీడియాలో ప్రముఖ నటులు, వ్యాపారవేత్తల పేరుతోనూ పెట్టుబడుల స్కాములు పెరుగుతున్నాయి. 'ఇప్పుడే ఇన్వెస్ట్ చేస్తే డబుల్ లాభం!' అంటూ.. అమాయకులను ఊరిస్తున్నారు. లాభాలకు ఆశపడి వారు చెప్పినట్టు చేస్తే.. ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం. 'తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం!', 'ఒక్క నెలలోనే మీ డబ్బులు డబుల్!' అంటూ కనిపించే యాడ్స్ వెనక సైబర్ నేరగాళ్ల వలలు ఉంటాయని గుర్తుంచుకోండి. ఇలాంటి వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. తెరపై కనిపించే ప్రముఖ ముఖాల్లో హావభావాలు తేడాగా ఉంటే.. ఆ ప్రకటనలూ తేడావేనని తెలుసుకోండి. అవి డీప్‌ఫేక్ టెక్నాలజీతో సృష్టించినవే కావొచ్చు. పెట్టుబడి పెట్టాలనుకుంటే.. అనుభవం ఉన్న ఫైనాన్షియల్ నిపుణుల సూచనలు ఫాలో అవ్వడమే ఉత్తమం. ఈ విషయంలో.. ఈ టిప్స్ చాలా ముఖ్యం!

**ఎవరైనా భారీ లాభాలు వస్తాయని చెబితే అది మోసమయ్యే అవకాశమే ఎక్కువ.**

వీడియోల్లో కనిపించే ప్రముఖుల హావభావాలు, లిప్ సింక్‌లో ఏవైనా తేడాలుంటే.. అది డీప్‌ఫేక్ కావచ్చు.
సినిమా తారలు, వ్యాపార ప్రముఖులు ప్రమోట్ చేస్తున్న స్కీమ్ నిజమేనా? కాదా? అని అధికారిక సోర్సుల ద్వారా తెలుసుకోవాలి.

**వెబ్‌సైట్లు.. వెరిఫైలు**

వెబ్‌సైట్లలో కొనుగోలు చేసేముందు.. అది నిజమైనదా? కాదా? అన్నది కచ్చితంగా తెలుసుకోవాలి. ముఖ్యంగా, పెద్దపెద్ద డిస్కౌంట్లు, తక్కువ ధరలకు వస్తువులను ఆఫర్ చేసే సైట్లను ప్రత్యేకంగా పరిశీలించాలి. ఇందుకోసం గూగుల్‌లో '%ూఎశీబ్ ్ఘట్ఱఅం తీవంబఠ్రీ%' అనే ఫీచర్ ఉంది. దీని ద్వారా వెబ్‌సైట్ విశ్వసనీయతను తెలుసుకోవచ్చు. అంతేగాక, '%వీఎ ూాఎ జవత్‌వతీ%' ద్వారా ప్రకటనల వివరాలు కూడా తెలుసుకోవచ్చు. ఇవీ ఫాలో అవ్వండి.

**'జాబ్' అంటూ జాదూ!**

ఇటీవల నకిలీ ఉద్యోగ ప్రకటనలతో యువత నుంచీ అందినకాడికి దండుకుంటున్నారు. 'జాబ్' ఆఫర్ అంటూ.. జాదూ చేసేస్తున్నారు. ముఖ్యంగా, ఇంట్లో కూర్చొని పెద్దమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని చెప్పే ఉద్యోగ అవకాశాలను నిశితంగా పరిశీలించాలి. ఏదైనా కంపెనీ ముందుగా డబ్బు అడిగితే.. అది నకిలీ కావచ్చని గుర్తించాలి. నిజమైన సంస్థలు ఎప్పుడూ ఉద్యోగ అభ్యర్థులను డబ్బు చెల్లించమని అడగవు. అందుకే ఈ నియమాలు.




**మామూలుగా ఏ కంపెనీ అయినా ఉద్యోగం కోసం డబ్బులు అడగదు.**

తక్కువ పని, ఎక్కువ జీతం అంటూ కాల్ వస్తే.. అది ఫేక్ అని గుర్తించాలి.
ఫిర్యాదు చేయాలనుకుంటే ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సంప్రదించాలి.

**రుణాల పేరుతో నిలువునా!**

నిజమైన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఎప్పుడూ వ్యక్తిగత సమాచారాన్ని అడగవు. కానీ, చాలా ఫేక్ లోన్ యాప్స్ వినియోగదారుల ఫొటోలు, కాంటాక్ట్ డీటెయిల్స్, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుని.. వారిని భయపెడుతున్నాయి. రుణాల పేరుచెప్పి.. నిలువునా దోచుకుంటున్నాయి. గూగుల్ సూచనల ప్రకారం, ఎప్పుడైనా లైసెన్స్ పొందిన ఆర్థిక సంస్థల ద్వారా మాత్రమే రుణాలు తీసుకోవాలి. ప్లే స్టోర్‌లో అనుమానాస్పదమైన యాప్ ఉంటే.. దాని గురించి రిపోర్ట్ చేయండి. ఈ విషయంలో ఈ జాగ్రత్తలు తప్పని సరి..

కేవలం రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ల నుంచే రుణం తీసుకోవాలి.
మీ పర్సనల్ డేటా అడిగే యాప్‌లు మోసపూరితమైనవిగా భావించాలి.
ఎవరైనా తక్కువ డాక్యుమెంట్లతో వెంటనే రుణం ఇస్తామంటే అప్రమత్తంగా ఉండాలి.


సో.. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏది నిజమో.. ఏది నకిలీదో తెలుసుకోవడం చాలా అవసరం. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకోవాలంటే సందేహాస్పదంగా ఉండే లింకులను క్లిక్ చేయకూడదు. ఏవైనా డీల్స్, ఆఫర్లు చూసిన వెంటనే అధికారిక వనరుల ద్వారా చెక్ చేసుకోవాలి. గూగుల్ ఇచ్చిన ఈ సూచనలను పాటిస్తే, ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడకుండా ఉండొచ్చు.

**యాక్సెస్.. ఇవ్వొద్దు**

ఏదైనా కంపెనీ ప్రతినిధి మీకు కాల్ చేసి.. మీ ఫోన్ లేదా కంప్యూటర్లో సమస్య ఉందని చెబితే నమ్మవద్దు. గూగుల్ ప్రకారం, అసలు కంపెనీలు ఎప్పుడూ ముందుగా వినియోగదారులను సంప్రదించవు. ఇలాంటి మోసాల నుంచి తప్పించుకోవాలంటే, ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా హెల్ప్‌లైన్ ద్వారా మాత్రమే సహాయం పొందాలి. ఇంకా భద్రత పెంచుకోవాలంటే, ఈ సెక్యూరిటీ చిట్కాలు చూడండి.

ఎవరైనా అకస్మాత్తుగా మీకు కాల్ చేసి, మీ కంప్యూటర్‌లో సమస్య ఉందని చెప్తే అప్రమత్తంగా ఉండాలి.
మీ ల్యాప్‌టాప్ లేదా ఫోన్‌ను ఎవరూ రిమోట్ యాక్సెస్ తీసుకోవడానికి అనుమతించకూడదు.
దృఢమైన భద్రత కోసం 2-స్టెప్ వెరిఫికేషన్ లేదా పాస్‌వర్డ్ మేనేజర్ ఉపయోగించండి.

# సోషల్ దునియాను దున్నేద్దామిలా!




సమాజంలో గొప్పగా బతకాలంటే.. ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంప్రదాయాలు పాటిస్తూ, నియమాలకు కట్టుబడుతూ వాటిని ఎదుర్కొన్నవాళ్లు సూపర్ అనిపించుకుంటారు! మరి సోషల్ మీడియాలో నెగ్గుకురావాలంటే.. కొన్ని సూత్రాలు తెలుసుకోవాలి. వాటిని కచ్చితంగా పాటించాలి. ఏది, ఎక్కడ పోస్టు చేయాలి? ఎవరిని ట్యాగ్ చేయాలి? ఎలాంటి హ్యాష్‌ట్యాగ్ పెట్టాలి? ఈ విషయాలన్నీ తెలిస్తే సోషల్ దునియాలో మీరు అదుర్స్ అనిపించుకుంటారు.నిద్ర లేచింది మొదలు ఎన్ని పనులున్నా.. నెట్టింట్లోకి తరచూ తొంగి చూస్తున్నాం. లెక్కకు మిక్కిలి పోస్టులు పెడుతున్నాం. లైకులొస్తే హైకూలు పాడుకుంటున్నాం. నెగెటివ్ కామెంట్లు వస్తే కుదేలవుతున్నాం. ఇలా సామాజిక మాధ్యమాల్లో నిరంతరం ఉనికిని చాటుకుంటూనే ఉన్నాం. నిద్రలో తప్ప.. ఫోన్ పక్కనపెట్టి ఓ రెండు గంటలు ఉండటం దాదాపు అసాధ్యంగా మారిపోయింది. కాస్త కఠినంగా ఉందాం అనుకున్నా.. గంట గడవకముందే ఎక్స్‌లో చిట్టిపొట్టి కబుర్లు పంచుకోవాలనిపిస్తుంది. ఇన్‌స్టా రీల్ పోస్టు చేయాలనిపిస్తుంది. అలాగని అనుకున్నవన్నీ సామాజిక మాధ్యమాల్లో పెట్టేసి పండుగ చేసుకుంటానంటే పొరపాటే! పోస్టు చేసే ముందు కాస్త ఆలోచించాలి. అప్పుడే మీరు మంచోళ్లు అనిపించుకుంటారు.

**ఫ్రీగా ఫొటోలు..**

పొడి పొడి మాటల్లో.. చేసే పోస్టు అంత ఆసక్తిగా ఉండదు. అదే అక్షరాలకు ఆకట్టుకునే ఫొటో జోడిస్తే ఫాలోవర్లు కచ్చితంగా ఆగి చూస్తారు, తర్వాత చదువుతారు. అయితే దొరికిన ఇమేజ్ వ్యాసానికి జత చేస్తే కచ్చితంగా ఎప్పుడో ఒకప్పుడు కాపీరైట్స్ సమస్య రావచ్చు! అందుకే సోషల్ మీడియాలో పోస్టు చేయడానికి మీరు క్లిక్‌మనిపించిన ఫొటోలకే తొలి ప్రాధాన్యం ఇవ్వండి. కాపీరైట్స్ సమస్య లేకుండా ఉచితంగా ఫొటోలను అందించే ఇమేజ్ స్టాక్ వెబ్‌సైట్లు ఉన్నాయి. వాటినుంచి ఇమేజ్‌లు డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. ఈ సైట్లలో విభాగాల వారీగా ఫొటోలను వెతకొచ్చు. ఈ వెబ్‌లింక్‌లు ప్రయత్నించండి.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..







చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్ధాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.

కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.


బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

**ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?**

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా,



ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు, మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళ్లు).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లుని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

**పిప్పలి ప్రయోజనాలు**

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

**సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు**

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..**

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

**ఎలా తినాలి?**

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..



40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా పోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..? అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోవడం వల్ల కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710